VISALAANDHRA VIJAYAWADA Phone No. [illegible]

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. ఎ 193

ఆంధ్రదేశమంతా ఉద్రేకం ఊపిన ఉత్తమనాటక ప్రదర్శనం!
11-3-59 ఉయ్యూరులో రాత్రి 10 గంటలకు
([illegible])
[illegible]
రక్త కన్నీరు
నాగభూషణం - [illegible] - సీత మొదలగువారు
రేట్లు: 5-00, 3-00, 2-00, 1-00.
[illegible]

విశాలాంధ్ర

706153

యం. పి. నారాయణన్
మోటారు పార్ట్సు డీలర్ - ప్రకాశంరోడ్ - విజయవాడ-2
||
ఫోర్డు & [illegible] ట్రక్కులకు స్పేర్‌పార్టులు
అన్ని ట్రక్కులకు-కార్లకు కొత్తగా వచ్చినటువంటి
[illegible]
[illegible]
81 & 82 మౌంట్‌రోడ్ - మద్రాస్-2

7 సంపుటి] విజయవాడ • మార్చి 10 1959 • మంగళవారం | సంచిక 347

భూముల పంపకం జరిగిన మీదటనే సహకార వ్యవసాయం

వ్యవసాయ సంస్కరణలపై పత్రికాగోష్ఠిలో శ్రీ అజయఘోష్ వివరణ

అనవసర వివాదాలకు తావివ్వక, సీలింగ్ సమస్యపై కేంద్రీకరించమని నెహ్రూకు విజ్ఞప్తి

(విశాలాంధ్ర విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 8

భూకమతాలకు వెంటనే గరిష్ట పరిమితిని నిర్ణయించి, అదనపు భూమిని నిరుపేదలకు పంచిపెట్టాలనీ, ఆ తరువాతనే సహకార వ్యవసాయంకోసం వారిని ప్రోత్సహించవలసి వుంటుందనీ నేడిక్కడ పత్రికావిలేఖరులతో భారత కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అజయఘోష్ అన్నారు.

సహకార వ్యవసాయం విషయం పార్లమెంటులో భూములను పంచాలన్నందుకు కమ్యూనిస్టు పార్టీని ప్రధాని నెహ్రూగారు విమర్శించినవిషయం విలేఖరులు నేటి పత్రికాగోష్ఠిలో శ్రీ అజయఘోష్ దృష్టికి తీసుకొనిరాగా ఆయన యిలా అన్నారు:

నెహ్రూగారు పండితులు మా పార్టీ చేసిన ప్రకటనను చదివివుంటే నాకిలా విమర్శించివుండేవారు కాదనుకుంటాను. భూకమతాలకు పరిమితిని నిర్ణయించి అదనంగావున్న భూమిని పేదరైతులకు భూమిలేని వ్యవసాయ కార్మికులకు, పంచాలనే డిమాండ్ ఈ నాటిది కాదు. ఇది జరగాలని మేము ఎంతో కాలంగానే కోరుతున్నాం. ఈ విషయంలో మా వైఖరి మారలేదు. కాంగ్రెసు కూడా పూర్వం ఇదే వైఖరిని తీసుకొన్నది. నాగపూర్ మహాసభలో కూడా చాలమంది కాంగ్రెసుసభ్యులు ఇదే వైఖరిని తీసుకొన్నారు.

నాగపూర్ తీర్మానంలో ఆ భాగానికి మేము చేసిన విమర్శనా, అసలు తీర్మానానికి వ్యతిరేకంగా ఆచార్య రంగాలాంటివారు తీసుకొన్న వైఖరికీ ఎలాంటి సంబంధం లేదని నేను స్పష్టం చేయగోరుతున్నాను. సహకార వ్యవసాయాన్ని మేము కోరతాం. అయితే ఎప్పుడు ఎలా అన్న సమస్య విషయంలోనే అభిప్రాయ భేదం. గుర్రానికి ముందు బండిని పెట్టలేముకదా! మొట్టమొదట తీసుకోవలసిన చర్య భూకమతాలకు పరిమితిని నిర్ణయించడం; రెండో చర్య: పేదరైతులకూ, భూములులేని వ్యవసాయ కార్మికులకూ అదనంగా వున్న భూములను పంచడం; మూడో చర్య: సహకార వ్యవసాయ సంఘాలను స్థాపించుకోవలసిందిగా రైతులను అన్నివిధాలా ప్రోత్సహించడం. అయితే అందుకు రైతులను ఏవిధంగానూ బలవంతపెట్టే అవసరంలేదు. సహకార వ్యవసాయ సంఘాలకు ప్రత్యేకమైన సదుపాయాలను కలుగచేయాలి. సహాయాన్ని కూడా చేయాలి.

వ్యవసాయోత్పత్తి పెంచాలంటే రైతులలో ఒక రకమైన ఉత్సాహాన్ని కలుగచేయాలి. వారికి ఉత్సాహం యిచ్చే చర్యలను ప్రభుత్వం వెంటనే తీసుకొని, అలాంటి వాతావరణాన్ని సృష్టించాలి. భూముల పంపకం జరుగుతుందనే వాగ్దానం పేదరైతుల, వ్యవసాయ కార్మికులకుండు లేనప్పుడు ఆచార్య రంగాలాంటివారు రైతులను భయపెట్టేందుకు చక్కటి అవకాశం ఏర్పడుతుంది. ఈ విధంగా సహకార వ్యవసాయాన్ని గురించి రైతాంగంలో చెడు అభిప్రాయాన్ని కలుగచేయడానికి వారికి చక్కటి అవకాశాన్ని యిచ్చినవారమవుతాం.

ఒకవైపున సహకార వ్యవసాయం మీద వివాదాలు చెలరేగుతున్నాయి. మరోకవైపున సహకార వ్యవసాయానికి ముందుగా అవసరమైన భూకమతాల పరిమితి విషయమై ప్రభుత్వ నాయకులు పట్టించుకోవడంలేదు. భూకమతాలకు ఎంత గరిష్టపరిమితి నిర్ణయించాలి, దానిని ఎలా అమలుజరపాలి అన్న విషయం మరుగున పడిపోతున్నది.

భూముల అన్యాక్రాంతాలను అరికట్టాలి

ఇప్పుడు వేగవంతమైన సాగుతున్న భూములబినామీ ట్రాన్స్‌ఫర్లను, అన్యాక్రాంతాలను ప్రధానమంత్రిగారు తీవ్రంగా దృష్టిలోకి తీసుకోనక పోవడం నాకు ఆశ్చర్యకరంగా వుంది. ఈ ట్రాన్స్‌ఫర్లు అన్యాక్రాంతాలని ప్రణాళికాసంఘమే విమర్శించిన విషయం ప్రధాని నెహ్రూకు తెలిసివుండాలి.

భూకమతాలకు పరిమితి నిర్ణయించడానికి శాసనాలను ప్రవేశపెట్టేముందే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ తనపార్టీ నాయకత్వాన గల రాష్ట్ర ప్రభుత్వాలకు [illegible] ఎప్పుడు సాగిపోతున్న అన్యాక్రాంతాలను అరికట్టడానికి తక్షణమే ఆర్డినెన్సులను జారీ చేయవలసిందిగా కోరవచ్చు.

సీలింగ్ లక్ష్యమేమిటి?

1949 లో కాంగ్రెసువారు నియమించిన వ్యవసాయ సంస్కరణల కమిటీవారే స్వయం పోషకమైన కమతానికి మూడురెట్లుగా భూకమతాల పరిమితి నిర్ణయించాలనిసిఫార్సు చేశారు. అసలు భూకమతాలకు పరిమితి నిర్ణయించాలన్న దానికి లక్ష్యం ఏమిటి? పేదలకు పంచడానికి భూమిని లభ్యం చేయడానికి కదా అని శ్రీ అజయఘోష్ అన్నారు.

పత్రికా గోష్ఠిలో అజయఘోష్‌కు ప్రక్కనే కూర్చున్న శ్రీ మాకినేని బసవపున్నయ్యగారు ఈ సందర్భంలో జోక్యం కల్పించుకొని మాట్లాడుతూ ప్రధానమైన రాష్ట్రాలెన్నింటిలోనూ నూటికి 80 నుండి 85 వంతుల భూమి నూటికి ముప్పది వ్యక్తుల స్వాధీనంలోనే వున్నదని తెలిపారు.

పంచేనాటికి భూములు మిగలక పోవచ్చు

ఆ తరువాత శ్రీ అజయఘోష్ తన వివరణను కొనసాగిస్తూ యిలా అన్నారు:

భూములన్నీ అన్యాక్రాంతం అయిన తరువాత పంచడానికి ఇంకా భూమి మిగులదు. అప్పుడు భూసంస్కరణలు కేవలం కాగితాలపైగా మాత్రమే తయారవుతాయి. మేము ఈనాడు కొత్తగా చెపుతున్నదేమీ లేదు. ప్రణాళికా సంఘం చేసిన సబబైన సిఫార్సుల నన్నిటినీ భారత ప్రభుత్వం ఆమోదించింది. తాము ప్రతిపాదించుచున్న దానిని కాంగ్రెసువారు త్వరితంగా అమలుజరిపితే వారితో మాకు తగాదా లేదు. అనుమానాలను మాత్రమే మేము వెలిబుచ్చుతున్నది. ఈవిధంగా మనం ఒకరితో ఒకరు పోట్లాడుకోవడంవలన ఎలాంటి ప్రయోజనం వుండదు. తక్షణమే తీసుకోవలసిన చర్యలపై అంగీకారానికి వద్దాం. ఏమిటి ఆ తక్షణ చర్యలు? భూకమతాలకు పరిమితి నిర్ణయించడం. భూముల అన్యాక్రాంతాలను రద్దు చేయడం.

నిజానికి నేడు ప్రధాని నెహ్రూ సహకారవ్యవసాయ సమస్యపై పెద్దగా వివాదం లేవదీయడం [illegible] క్రిందకు వస్తుంది. ఈలోపున అభివృద్ధి నిరోధకులు రైతులందరినీ ఈ విషయమై రెచ్చగొట్టి భూములు అన్యాక్రాంతాలను చేయడానికి ప్రోత్సహిస్తారు. ఈ విధంగా చివరికి భూకమతాల శాసనం వచ్చేటప్పటికి పంచడానికి భూమే లేకుండా పోతుంది.

భూమిని జాతీయం చేయాలన్న వాదనను ప్రస్తుతం కమ్యూనిస్టుపార్టీ ఎందుకు

(మిగతా 4 వ పేజీలో)

సర్దార్ పణిక్కర్

ప్రణాళికాసంఘ సభ్యుడుగా నియమించబడే సూచన

న్యూఢిల్లీ, మార్చి 6

సర్దార్ కె. యమ్. పణిక్కర్ త్వరలోనే ప్రణాళికా సంఘంలో సభ్యుడుగా చేరతారని తెలుస్తోంది.

శ్రీ పణిక్కర్ ప్రస్తుతం పారిస్‌లో భారత రాయబారిగా వున్నారు. ఆ పదవినుండి కొద్దివారాల్లోనే ఆయన విరమించబోతున్నారు.

ఆ తరువాత ఆయన ప్రణాళికా సంఘ సభ్యుడుగా నియమించబడతారని తెలుస్తోంది. (పి. టి.)

పార్టీనిధి వసూళ్లు

శ్రీ నండూరి ప్రసాదరావు గారి కార్యక్రమం వాయిదా

హైదరాబాదు, మార్చి 8

కమ్యూనిస్టు పార్టీనిధి సేకరణ సందర్భంలో శ్రీ నండూరి ప్రసాదరావు గారి కార్యక్రమాలు కొన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయబడ్డాయి. పంజాబు రైతాంగ ఆందోళన సందర్భంలో శ్రీ ప్రసాదరావు గారు అత్యవసరంగా అక్కడకు వెళ్ళడం వలన ఆంధ్రలో పార్టీనిధి వసూళ్ళ కార్యక్రమంలో తాను పాల్గొనలేక పోతున్నానని శ్రీ ప్రసాదరావుగారు తెలియజేస్తున్నారు.

యుగోస్లావియా విచ్ఛిన్నకర పాత్ర

ఇరాక్, అల్జీరియా పార్టీల ప్రకటన

మాస్కో, మార్చి 7

జాతీయ కమ్యూనిజం, అరబ్ కమ్యూనిజం అనే [illegible] సిద్ధాంతాలతో కమ్యూనిస్టు పార్టీలను యుగోస్లావియా [illegible] ప్రోత్సహిస్తున్నదనీ, అరబ్బు కమ్యూనిస్టు పార్టీలలోను, ప్రజాస్వామ్య శక్తులలోను చీలికలు కల్పిస్తున్నదని ఇరాక్, అల్జీరియా కమ్యూనిస్టు నాయకులు నిన్న ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఈ ప్రకటనను మాస్కోలో విడుదల చేశారు. దీనిని సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రసారం చేసింది. ఉభయ దేశాల్లోనూ గల పరిస్థితులను ఒకరి కొకరు తెలియపరచుకున్న అనంతరం, ఈ సంయుక్త ప్రకటన తాము తయారు చేసినట్లు వీరు తెలియజేశారు.

ఇరాక్ పార్టీ కార్యదర్శి సెలిమ్ అదిల్ నాయకత్వాన ఇరాక్ కమ్యూనిస్టు ప్రతినిధివర్గం అల్జీరియా పార్టీ నాయకులను కలుసుకొని సంప్రదింపులు జరిపారు.

హనుమంతరావు కమిటీ సిఫారసులు ఆచరణ సాధ్యం కావట: కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాదు, మార్చి 9

హనుమంతరావు కమిటీ సిఫారసులను అమలు జరిపితే ఎక్కువ పరిశ్రమలు మూలపడతాయని కార్మిక శాఖా మంత్రి శ్రీ సంజీవయ్యగారు కార్మిక శాఖపద్దుపై చర్చకు సమాధానమయిస్తూ నేడు శాసన సభలో అన్నారు.

ఎక్కువ వేతనాలు కోరేముందు, యజమానులు ఎంతవరకు ఇవ్వగలరో చూడాలనీ, లేనిపక్షంలో పరిశ్రమలు మూతపడేటట్లు చేయడమే అవుతుందనీ అన్నారు. తాజ్ గాజు ఫ్యాక్టరీ ఈవిధంగానే మూసివేయబడిందన్నారు. హనుమంతరావు కమిటీ సిఫారసులను అమలు జరుపవలసి వస్తే ఎక్కువమంది తమ పరిశ్రమలను మూసివేయవలసి వస్తుందని ఆయన వాదించారు.

ఆంధ్రలో [illegible] కార్మికుల వేతనాలు ఇతర రాష్ట్రాలలో వారికంటె తక్కువేననీ, అయితే మన రాష్ట్రం వ్యవసాయిక రాష్ట్రం అవడంచేత అది సహజమని, ఎక్కువ పరిశ్రమలుంటే, ఎక్కువ జీతాలూ, ఎక్కువ వేతనాలుకూడా ఉంటాయనీ అన్నారు.

కార్మిక రంగంలో అంతా ప్రశాంతంగానే ఉన్నట్లు మంత్రి తెలియజేశారు. ఫ్యాక్టరీ తనిఖీలు పెరుగుతున్నందువలన, ప్రమాదాలు తగ్గుతున్నాయని మంత్రి అన్నారు.

[illegible] 3,48,001 నుండి, 4,01,581 కి పెరిగాయనీ, [illegible] కర్మాగారాలు 1666 నుండి 1897 కు పెరిగాయనీ అన్నారు. దీనినిబట్టి చట్టాలు ఎంత కట్టుదిట్టంగా అమలుజరుగుతున్నాయో బోధపడుతుందని అన్నారు.

రిజిస్ట్రేషన్లు త్వరత్వరగా రద్దు చేయడం లేదన్న విమర్శగురించి చెబుతూ రిజిస్ట్రేషన్ల రద్దు 1957 లో 73 జరిగితే 1958 లో 110 జరిగాయని మంత్రి తెలియజేశారు. సమ్మెల సంఖ్య 47 తగ్గి నిలిచిపోయిందనీ, అయితే పాల్గొన్న వారి సంఖ్య 18124 నుండి 15000 కు తగ్గిపోయిందనీ, అన్నారు. దీనినిబట్టి పారిశ్రామిక శాంతి ఎక్కువగా నెలకొన్నట్లు బోధపడుతుందన్నారు.

నిరుద్యోగ సమస్య గురించి చెబుతూ ఈ పరిశీలన జరిపిన కాలంలో ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిల ద్వారా పనులలో ప్రవేశించిన వారి సంఖ్య 10,306 నుండి 14,495 కు పెరిగిందన్నారు. ఉద్యోగాల కోసం పేర్లు నమోదు చేసుకొన్న వారి సంఖ్య 1,24,326 నుండి 14,1000 లకు పెరిగిన విషయాన్ని మాత్రం తెలియచేయలేదు.

మంత్రులు పోటీ సంఘాలు పెడుతున్నారన్న విషయం నిజం కాదన్నారు. ట్రేడ్ యూనియన్ చట్టం క్రింద ఏడుగురు సభ్యులు కలిసి ఒక సంఘంగా ఏర్పడవచ్చుననీ, అటువంటి సంఘం మంత్రిని ఆహ్వానిస్తే వెళ్ళటంలో తప్పేమిటని అన్నారు.

వివిధ ఎవార్డులను, కోర్టుల నిర్ణయాలను, ట్రిబ్యునల్ తీర్పులను అమలు జేయడానికి ఒక ప్రత్యేకాధికారిని నియమించినట్లు మంత్రి తెలియజేశారు. వివిధ ట్రేడ్‌యూనియన్ల ప్రతినిధులు గల స్థానిక కమిటీలనుకూడా త్వరలో ఏర్పరుస్తామని మంత్రి అన్నారు.

హనుమంతరావు కమిటీ సిఫారసులను అమలు చేయడంలో విఫలమైనందుకు ఆక్షేపిస్తూ శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ప్రతిపాదించిన కోత తీర్మానం 25 - 115 వోట్లతో వీగిపోయింది. పద్దును సభవారు ఆమోదించారు.

* * *

ఢిల్లీలో రెండురోజులుగా జరిగిన భారత వాణిజ్య పరిశ్రమల మండలి సమావేశం ఈ నెల 8 తో ముగిసింది.

సోవియట్ ప్రతిపాదనలకు అమెరికా సమాధానం?

వాషింగ్టన్, మార్చి 8

బెర్లిన్ సమస్యపై సోవియట్ అందజేసిన పత్రానికి అమెరికా తన సమాధానాన్ని రూపొందించినట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం అమెరికా తన సమాధాన పత్రం విషయమై బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీలతో చర్చిస్తున్నది.

విదేశాంగమంత్రుల సమావేశానికి అమెరికా అంగీకరిస్తుందని, అయితే ఈ సమావేశంలో సోవియట్ ప్రతిపాదనలుమాత్రమేగాక మొత్తం జర్మనీ సమస్యఅంతటినీ చర్చించాలని అమెరికా కోరవచ్చునని తెలుస్తున్నది. విదేశాంగ మంత్రుల సమావేశంలో పోలెండు జెకోస్లావేకియాలు పాల్గొనటానికి అమెరికా అభ్యంతర పెట్టదని అయితే బెర్లిన్, జర్మనీ సమస్యలపై జరిగే చర్చలలో మాత్రం అవి పాల్గొన రాదని అమెరికా తెలియజేస్తుందట.

విదేశాంగ మంత్రుల సమావేశం ఫలితాలు సంతృప్తికరంగావుంటే అప్పుడు శిఖరాగ్ర సమావేశం విషయం అమెరికా ఆలోచిస్తుందట.

* * *

చిన్నరకం, మధ్యరకం పరిశ్రమలకు ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు, పెట్టుబడులు పెట్టే పద్ధతి అనుసరణీయమని భారత వాణిజ్య, పరిశ్రమల మండలి ఉపసంఘంవారు తమ నివేదికలో సూచించారు.

సోకర్నో - హోచిమిన్‌ల సంయుక్త ప్రకటన

జకార్తా, మార్చి 8

అణు ఆయుధాలను తగ్గించి, ఉత్పత్తిని నిషేధించాలనీ, అణ్వస్త్ర పరీక్షలను నిలిపివేయాలని ఇండోనేషియా అధ్యక్షులు సోకర్నో, ఉత్తర వియత్నాం అధ్యక్షుడు హోచిమిన్ ఒక సంయుక్త ప్రకటన చేశారు. ఇండోనేషియాలో పర్యటించి డాక్టర్ హోచిమిన్ స్వదేశానికి బయలుదేరిన సమయంలో ఈ సంయుక్త ప్రకటన విడుదలచేశారు.

సైనిక కూటములను నిర్మించటంవలన అంతర్జాతీయ ఉద్రిక్తత పెరుగుతుందే కాని తగ్గదని ఈ సంయుక్త ప్రకటనలో ఉద్ఘాటించారు.

సైనిక సంధిపై 'డాన్' వ్యాఖ్య

కరాచీ, మార్చి 8

భారతదేశానికి వ్యతిరేకంగాకూడా ఉపయోగపడుతుందని స్పష్టమైన హామీనిచ్చినప్పుడే ఇటీవల జరిగిన పాక్ అమెరికా సైనికసంధి పాకిస్తాన్‌కులాభకరమని 'డాన్' పత్రిక వ్రాసింది.

డాన్ ఇంకా ఇలా వ్రాసింది:

"ఈ సంధిపై అమెరికా వైఖరి తృప్తికరంగా లేదు. ఒకవైపున సంధిపై సంతకాలు జరుగుతుండగా మరోకవైపున అమెరికా రాయబారి ఢిల్లీలో భారత ప్రధానికి హామీ ఇవ్వవలసిన అవసరం ఏమొచ్చింది.

సంధిపత్రంపై జరుగుతున్న వేర్వేరు వ్యాఖ్యానాల ఫలితంగా పాక్ ప్రజలలో గందరగోళం హెచ్చి, ఈ సంధివల్లకూడా ప్రయోజనం లేదనే భావం ఏర్పడుతుంది.

కమ్యూనిజం అనే పెలుగు పాక్‌పైకి దాడిచేస్తే అమెరికా సహాయంచేస్తుందట. ఇండియా అనే 'బెబ్బులి' దాడి చేస్తే మాత్రం సహాయం చేయదట. ఇట్టి ఒడంబడికల వలన పాకిస్తాన్‌కు ఏమి ప్రయోజనం అని డాన్ వ్రాసింది.

పాకిస్తాన్ ప్రభుత్వ రేడియోమాత్రం ఒడంబడికపై శ్రీ బేగ్ చేసిన వ్యాఖ్యను పదే పదే ప్రసారం చేసింది.

వాషింగ్టన్ - పారిస్‌లకు మాక్మిలన్ ప్రయాణం

లండన్, మార్చి 8

మాస్కో సంభాషణలను గురించి మిగిలిన మిత్రరాజ్యాలకు తెలియ చేయడానికి జర్మనీ, బెర్లిన్ సమస్యలపై పశ్చిమ దేశాలు అవలంబించవలసిన వైఖరిని తెల్సుకోడానికి బ్రిటిష్ ప్రధాన మాక్మిలన్ రేపు బయలుదేరి పారిస్, వాషింగ్టన్‌లు వెడతారు. మాక్మిలన్ వెంట విదేశాంగశాఖకార్యదర్శి సెల్విన్ లాయిడ్ కూడావుంటారు. సోమవారం పారిస్ వెళ్ళి అక్కడినుండి పశ్చిమ జర్మనీ వెళ్ళి మార్చి 17 న మాక్మిలన్ పరివారం కెనడా వెడతారు. తరువాత వాషింగ్టన్ చేరతారు.

ప్రాశ్చాత్య దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరపాలని పశ్చిమ రాజ్యాలు చేసినసూచనను మార్చి 1 వ తేదీన సోవియట్ అంగీకరించింది, అయితే పోలెండ్, జెకోస్లావేకియాలకు కూడా సమావేశంలో స్థానం ఉండాలనీ, జర్మన్ శాంతిసంధి ప్రతిపాదనలు మాత్రమే ఎజెండాలో ఉండాలనీ సోవియట్ తెలియజేసింది.

ఈ రెండు షరతులపైనా ఏమి సమాధానం పంపాలో మాక్మిలన్ పారిస్, బాన్, వాషింగ్టన్‌లలో చర్చిస్తారు. పోలెండు, జెకోస్లావేకియాలు ఈ సమావేశంలో పాల్గొనడానికి బ్రిటన్ గట్టిగా వ్యతిరేకించదుగాని ఎజెండాను పరిమితం చేయడానికి మాత్రం అంగీకరించదని అభిజ్ఞవర్గాల వారంటున్నారు.

సంబంధాలు ఇంకా విషమంగానే ఉన్నాయి

ప్రాశ్చాత్య దేశాల సంబంధాలు ఇంకా చాలా విషమంగానే ఉన్నాయని బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్ సోవియట్ యూనియన్‌లో పది రోజులు పర్యటించి బెల్‌ఫాస్టు చేరిన సందర్భంలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు. మాస్కో వెలిబుచ్చిన అభిప్రాయాలు ప్రస్తుతానికి పశ్చిమ రాజ్యాలకు అంగీకార యోగ్యంగా లేవని మాక్మిలన్ అన్నారు. పశ్చిమ రాజ్యాలు శిఖరాగ్రసమావేశానికి రాగలగడంలో తనకు ఎట్టి సందేహం లేదనీ, అయితే, ఏ సంభాషణలైనా విజయవంతంగా ముగించేందుకు పట్టు విడుపులుగల విధానాన్ని పశ్చిమరాజ్యాలు రూపొందించుకోవాలని అన్నారు.

భూసంస్కరణల వారోత్సవాలు

ఎరబాడు సభపై భూస్వామి గూండాగిరి

పలువురు రైతులకు గాయాలు

ఎర్రబాడు, మార్చి [illegible]

భూసంస్కరణల వారోత్సవం సందర్భంగా సూర్యాపేట తాలూకా ఎర్రబాడులో జరిగిన బహిరంగ సభపై భూస్వామి జన్నారెడ్డి, శ్యామసుందర రెడ్డి, గూండాలు కర్రలు [illegible] దాడిచేశారు. దీని ఫలితంగా పలువురు రైతులకు గాయాలు తగిలాయి. [illegible] రైతుకు [illegible] రక్తం ధారగా కారింది.

ఎర్రబాడు [illegible] శ్రీ జి. రాఘవరెడ్డి, శ్రీ టి. [illegible] మొదలగువారి నాయకత్వాన 50 మంది [illegible] కార్యకర్తలు బయలుదేరారు. [illegible] భూసంస్కరణల [illegible] 50 మైళ్ళ పాదయాత్రచేసి అనేక గ్రామాలలో సభలను భూసంస్కరణల ఆవశ్యకతను వివరించారు. రూ 5000 ల నికరాదాయం కల్గిన భూమిని పైగా మిగతాది పంచాలని, బంజరు భూములు పట్టాలు యివ్వాలని డిమాండ్ చేశారు. 40 వేలమందికి భూసంస్కరణల సందేశాన్ని అందజేశారు.

సూర్యాపేట తాలూకా శాసన సభ్యులు శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి, శ్రీ ఉప్పల మల్సూరు, తాలూకా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ బి. పిచ్చిరెడ్డి, శ్రీ జి. రాఘవరెడ్డి, శ్రీ కాకి చంద్రారెడ్డి మొదలగువారు ఫిబ్రవరి 21 తేదీ రాత్రి ఎర్రబాడు సభకు వెళ్ళారు. శ్రీ నరసింహారెడ్డిగారి మోటారు సైకిల్ ఒక రైతు యింటిలో పెట్టారు. అంతకు ఒక రోజుముందే గ్రామంలో బహిరంగసభ జరుగుతుందని తెలుసుకొని భూస్వామి శ్యామసుందరరెడ్డి రైతులను సమావేశపరిచాడు. కమ్యూనిస్టుపార్టీ వారికి అండ యివ్వకూడదని రు 500 ల [illegible] వ్రాయించుకొన్నాడు: కమ్యూనిస్టు పార్టీ వారికి అండయిచ్చిన రైతులు దబ్బు యివ్వవలెనని నిర్బంధించాడు. అప్పుడు ఆ యింటిలోనుండి మోటారుసైకిల్ [illegible] ప్రదేశంలో పెట్టారు.

ఈలోగా సమీపగ్రామాల కాంగ్రెస్ [illegible] శ్యామసుందరరెడ్డి సహాకారం [illegible]. శ్రీ నరసింహారెడ్డిగారి [illegible] నటించుచూ [illegible]. భూసంస్కరణల సభలో [illegible] కూడ [illegible] ఉపన్యసిస్తూండగానే, [illegible] "[illegible]" అనే గూండా నాయకత్వాన తప్పత్రాగిన 60 మంది కర్రలు, గునపాలు పుచ్చుకొని సభాస్థలానికి [illegible] బ్రాహ్మణులతో [illegible] వచ్చారు. [illegible] ఒక అరగంట సేపటికి యింకా ఎక్కువ [illegible] అడ్డుపెట్టిన [illegible] వంటూ వచ్చారు. [illegible] కార్యకర్తలు గూండాలను వారించగానే, వారి మొదలగు గూండాలు కర్రలతో, రాళ్ళతో ప్రజలపై దాడి చేశారు. పలువురు రైతులకు గాయాలు తగిలాయి. [illegible] రైతుకు నుదుటినుంచి రక్తం ధారగా కారింది. ప్రజలు కోపోద్రిక్తులై గూండాలను ప్రతిఘటించారు.

ఆటు తరువాత యితర గ్రామాల నుండి వచ్చిన నాలుగైదు వేలమంది ప్రజలు ఉత్సాహంతో ఊరేగింపుచేశారు. రాత్రి 10½ గంటలకు 6 వేలమంది ప్రజలతో సభా కార్యక్రమం ఆరంభమైంది. సభలో శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డిగారు భూసంస్కరణల గురించి వివరించారు. శ్యామసుందరరెడ్డి పంపిన గూండాల దౌర్జన్యాన్ని ఖండించారు. వారి యకరారు నామాల రాజ్యాన్ని ప్రజలు అంతమొందించుతారని హెచ్చరించారు.

ఆంధ్ర శాసనసభలో వాగ్వివాదం

ప్రశ్నకు సమాధానం యివ్వనని ముఖ్యమంత్రి పట్టుపట్టినందుకు

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాదు, మార్చి 9

ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసన సభలో ఒక ఉప ప్రశ్నకు సమాధానం యివ్వననడంతో ఆయనకు, ప్రతిపక్షంవారికి మధ్య తీవ్ర వాగ్వాదం చెలరేగింది.

కరీంనగర్ జిల్లా [illegible] నేత కార్మికుల సహకార సంఘంలో ప్రభుత్వం నామినేట్ చేసిన ఇద్దరు అనధికార సభ్యులు ఏపార్టీకి చెందినవారని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ బద్దం ఎల్లారెడ్డి గారు ఒక ప్రశ్న వేశారు.

[illegible]మంత్రి శ్రీ కళా వెంకట్రావు గారు ఈ ప్రశ్నకు సమాధానంగా "అటువంటి సంబంధాలేమీ లేవ"ని అన్నారు.

అందుపై శ్రీ ఎల్లారెడ్డి ఉపప్రశ్నలు వేస్తూ అధికారపక్షంవారు తమ పక్షానికి చెందినవారితోనే ఈ సహకార సంఘాలను నింపుతున్నారని వెల్లడించి, వారి పేర్లనుకూడా చెప్పి ఇది వాస్తవం కాదా అని అడిగారు.

దీనితో సభలో వాగ్యుద్ధం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మధ్యలో జోక్యం చేసుకొని ఈ "ఆరోపణ"కు సమాధానం యివ్వబోమని అన్నారు. సమాధానం చెప్పవద్దని శ్రీ కళా వెంకట్రావుగారికి సంజ్ఞచేశారు.

ప్రతిపక్ష నాయకస్థానంలో ఉన్న శ్రీ రావి నారాయణరెడ్డి, ముఖ్యమంత్రి ఈ విధంగా సమాధానం చెప్పననడం చాలా అనుచితమైన విషయమన్నారు. పైపెచ్చు రెవెన్యూమంత్రిని సమాధానం చెప్పవద్దని సైగచేయడం మరింత అనుచితమన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి మళ్ళీ "[illegible] ఆరోపణకు సమాధానం చెప్పబో"మని అన్నారు.

అందుపై శ్రీ రావి నారాయణరెడ్డి గారు మాట్లాడుతూ [illegible] ప్రశ్నలోనే ఆ సభ్యులు ఏ పార్టీకి చెందినవారన్న విషయం ఉందన్నారు. మంత్రి ఇదివరకు నిరాకరించినందునే సభ్యుడు ఉప ప్రశ్నలు వేస్తూ కొన్ని వాస్తవిక అంశాలను వెల్లడించారని, ముఖ్యమంత్రి అవసరమైతే ఆ సమాధానం వాస్తవం కాదని చెప్పవచ్చు తప్పితే సమాధానం చెప్ప నిరాకరించడం పూర్తిగా తప్పని అన్నారు.

తన పార్టీని బలపరచుకోవడం ఎవరైనాసరే మానవ స్వభావం కాదా అన్నారు.

అది మానవ స్వభావం కావచ్చు కాని, ప్రజాస్వామ్యంమాత్రం కాదని శ్రీ రావి నారాయణరెడ్డి అన్నారు.

ఏ రాష్ట్రంలోనైనా పరిస్థితి ఇలాగే ఉందని స్పీకరు అన్నారు. ఏ పార్టీ అయినప్పటికీ ఇదేవిధంగా చేస్తుందన్నారు. కాంగ్రెసు పార్టీవారు కాంగ్రెసు వారిని ఎన్నుకోడానికి ప్రయత్నిస్తారు.

ప్రతిపక్షంవారు దానిని ఖండించారు. ప్రజాస్వామిక విధానంలో రాజకీయ పార్టీలు తమతమ పార్టీలను ఎంతవరకు బలపరచుకోనగలుగుతాయన్న ప్రశ్న చాలా వివాదాస్పదమైన ప్రశ్న"అని అన్నారు.

ఇకముందు ఇటువంటి ప్రశ్నలను తాము అనుమతించబోమనీ, ఇటువంటి విషయాలను చర్చల సందర్భంలో తీసుకువచ్చేదానికి తగినంత అవకాశం ముందనీ స్పీకరు అన్నారు.

* * *

మార్చి 11 వ తేదీన తలపెట్టిన కోయంబత్తూరు జిల్లా కార్మిక సమ్మె వాయిదాపడింది.

విశాలాంధ్ర
మంగళవారం 10-3-1959

శిస్తు రెమిషన్లు

కర్నూలు జిల్లా ఆలూరు తాలూకాలో 1500 మంది రైతులు ఇటీవల కాన్సిల్లారును కలుసుకొని పంటలు బాగా దెబ్బతిన్నందున ఈ ఏటికి భూమి శిస్తు రెమిషన్ ఇవ్వాలని వాణిజ్య పంటలపై పన్నును రద్దు చేయాలని కోరారు. అనంతపురంజిల్లాలోని గుత్తి, కళ్యాణదుర్గం, అనంతపురం తాలూకాలలోని కొన్ని ప్రాంతాలలో పంటలు పూర్తిగా నష్టపడినందున, సుమారు 5 వేల మంది ప్రజలు తమ ఇండ్లను, భూములను వదలి ఇతర ప్రాంతాలకు వలస పోయారు. గుత్తి తాలూకాలో 78 గ్రామాల నుండి రైతులు జనవరి ఆఖరులో కాన్సిల్లారును కలుసుకొని పన్నుల నిలుపుదలతోపాటు తమ ప్రాంతంలో కరువు పనులు కూడా ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఉరవకొండ ప్రాంతంలో ఫిబ్రవరి మధ్యలో గవర్నరు పర్యటించినపుడు రెండువేల మంది రైతు కూలీలు గవర్నరును కలుసుకుని ఇదే కోర్కెను వెలిబుచ్చారు.

మా కార్యాలయానికి చేరిన ఈ కొద్దిపాటి వార్తలను పరిశీలించినప్పటికి, రాయలసీమ ప్రాంతంలో ముఖ్యంగా కర్నూలు, అనంతపురం జిల్లాల్లోని కొన్ని తాలూకాలలో పరిస్థితులు ఎంత తీవ్రంగా ఉన్నాయో బోధపడుతుంది.

శిస్తు రెమిషన్లు, వాణిజ్య పంటలపన్ను రద్దు, కరవు పనులు ప్రారంభం– ఈ మూడు ఈ ప్రాంతంలో తక్షణ సమస్యలుగా రూపొందాయి.

పత్తి, వేరుసెనగ, మిర్చి, పొగాకు, పసుపు– మొదలైన వాణిజ్య పంటలపై ప్రభుత్వం పన్ను విధించినప్పటినుంచి, ఈ పన్ను రద్దుచేయాలని ఆంధ్ర రైతాంగం ఆందోళన చేస్తూనే వున్నది. గత సంవత్సరం వ్యాపార పంటలు రాష్ట్రంలోని పెక్కు ప్రాంతాలలో నష్టపడినందున వాణిజ్య పంటల పన్ను వసూలును ప్రభుత్వమే ఆపు చేయక తప్పలేదు. ఈ సంవత్సరంపరిస్థితికూడా అధ్వాన్నంగా వుంది. వేరుసెనగపంట రాష్ట్రం అంతటా దెబ్బతిన్నది. పొగాకు, మిర్చి, పత్తి కూడా [illegible] తిన్నాయి. పొగాకు ధర బాగా పడిపోయింది. రాయలసీమ ప్రాంతంలో మొత్తం పంటలన్నీ నష్టమై కొన్ని ప్రాంతాలలో కరువు పరిస్థితులేర్పడ్డాయి. కనుకనే ఇటీవల హైదరాబాదులో సమావేశమైన ప్రదేశ్ రైతు సంఘ కార్యవర్గం [illegible] పంటల పన్నును రాష్ట్రమంతటా రద్దుచేయాలని తీర్మానించింది. ఈ పరిస్థితి సందర్భాన్ని [illegible] పన్నును ప్రభుత్వం మొత్తం రద్దుచేయాలని కోరుతున్నాము.

శిస్తు వసూళ్ళ విషయంలో ప్రతిఏటా ముఖ్యంగా [illegible] కరవు ప్రాంతంలో ఒకముఖ్యలోపం జరుగుతున్నది. పైరు కోతకు రావటానికి చాలా కాలం ముందుగనే, గ్రామోద్యోగులు [illegible] వస్తున్నారు. ఆ తరవాత వర్షాభావం వలన, తెగుళ్ళ మొదలైన వ్యాధులవలన పంట [illegible] [illegible] రైతులు ఆందోళన చేయటం [illegible]. ఆ ప్రాంతం రైతాంగము, ఈ విషయం తాసిల్దారుకు తెలియజేసి, ఈ సంవత్సరం రూపాయికి 2 అణాల పంట మాత్రమే పండిందని, కనుక శిస్తు రెమిషన్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

రాయలసీమ ప్రాంతంలో, ముఖ్యంగా కర్నూలు, అనంతపురం జిల్లాలలోని పరిస్థితులు కొంతవరకైనా మెరుగు కావాలంటే, వాణిజ్యపంటల పన్నును, శిస్తు వసూళ్ళను నిలుపుదల చేయటంతోపాటు, తక్షణమే కరువుపనులుకూడా ప్రారంభించటం అవసరం. [illegible] రైతులు కొంపా గోడు వదలి, ఆలుబిడ్డలతో పొట్ట కూటికై ఇతర ప్రాంతాలకు వలస పోతారంటేనే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉన్నదో బోధపడగలదు.

గుత్తి తాలూకాలో ఇంతకు ముందే ఎస్టిమేట్లు తయారై, పనులుమాత్రం ప్రారంభం కాని, చెరువుల రిపేరు పనులను ప్రభుత్వం వెంటనే పూనుకోవాలని రైతాంగం ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఈ పనులవలన రైతాంగానికి ప్రస్తుతం కొంత పని లభించడంతోపాటు, వ్యవసాయానికి అవసరమైన చెరువుల మరమ్మత్తుకూడా జరుగుతుంది.

రాయలసీమ ప్రాంతంలో ఏర్పడిన తీవ్రపరిస్థితిని ప్రభుత్వం గుర్తించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. వాణిజ్య పంటల పన్నును రద్దు చేసి, పంటలు బాగా పోయిన చోట శిస్తు రెమిషన్లు ఇచ్చి, కరువు పనులు ప్రారంభించాలని కూడా విజ్ఞప్తి చేస్తున్నాము.

ఖండసారిపై ఎక్సైజు పన్ను

శ్రీ వై. వి. కృష్ణారావుగారి విమర్శ

హైదరాబాదు, మార్చి 6

ఆంధ్ర ప్రదేశ్ చెరకు రైతుల ఉత్పత్తిదారుల సంఘ అధ్యక్షుడు శ్రీ వై. వి. కృష్ణారావుగారు ఈ విధంగా ప్రకటించినారు:

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ఖండసారిపైన ఎక్సైజు పన్ను విధించటం చాలా దురదృష్టకరమైన విషయం.

ఇంతవరకూ ఖండసారి పరిశ్రమ గృహపరిశ్రమగా [illegible] గ్రామాలలో, సన్నకారు [illegible] వస్తున్నారు. [illegible] పన్ను విధించడంలేదు. ఇటువంటి [illegible] ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ పరిశ్రమ కొంత ప్రోత్సాహం పొందుతున్నది. రాష్ట్రంలో [illegible] ఖండసారి ఉత్పత్తి కేంద్రాలు పనిచేస్తున్నాయి.

ఖండసారి పరిశ్రమ [illegible] పంచదార మిల్లులు [illegible] చేస్తున్నారు. పన్నులు కూడా విధించాలంటున్నారు. కేంద్రప్రభుత్వం ఈ ఆందోళనకు తలఒగ్గింది. [illegible] క్వింటాల్ వెయిట్‌కు రు. 5.6 ఎక్సైజుపన్ను విధించడంలో ఎంత మాత్రం సమర్థనీయం కాదు. ఇది ఈ పరిశ్రమకు ఎంతో హాని కలుగజేస్తుంది. ఈ పన్ను [illegible] ప్రస్తుతం పరిశ్రమను సాగించడం సాధ్యం కాదు. అందుచేత ఇప్పుడు విధించిన ఈ పన్నును విరమించవలసిందిగా కోరుతున్నాను.

రవీంద్రకవి శతవార్షికోత్సవాలు

పెద్దఎత్తున జరపాలని పద్మజానాయుడు విజ్ఞప్తి

కలకత్తా, మార్చి 8

విశ్వకవి రవీంద్రుని శతవార్షికోత్సవాలను దేశమంతటా [illegible] ఉత్సాహంగా [illegible] జరపాలని పశ్చిమ బెంగాల్ గవర్నరు కుమారి పద్మజానాయుడు విజ్ఞప్తి చేశారు.

1961లో జరుగబోయే ఈ ఉత్సవాలను ఘనంగా జరపడానికి సోవియట్ యూనియన్‌లో కూడా పెద్ద యెత్తున ఏర్పాట్లు చేస్తున్నారని ఆమె అన్నారు.

చింతకాని వ్యవసాయ కార్మిక సంఘం

ఖమ్మం జిల్లా, మార్చి 2

ఖమ్మం తాలూకా చింతకాని ప్రాంతీయ వ్యవసాయ కార్మిక కార్యకర్తల సమావేశం ఇటీవల పెదగోపతి గ్రామంలో శ్రీ కణితిశెట్టి సత్యంగారి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి 14 గ్రామాలనుండి 50 మంది కార్యకర్తలు హాజరయ్యారు. సమావేశంలో తాలూకా కమ్యూనిస్టు సమితి నాయకులు శ్రీ డి. వాసుదేవరావు, చింతకాని ప్రాంతీయ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ వంకాయలపాటి వీరయ్య, తాళ్ళపల్లి రాములుగార్లు ప్రసంగించారు.

ప్రాంతీయ కమిటీ అధ్యక్షులుగా శ్రీ [illegible] వెంకయ్య, కార్యదర్శిగా శ్రీ తాళ్ళపల్లి రాములు, మరి 10 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ప్రాంతీయ కమిటీ ఆఫీసు [illegible] గ్రామంలో పెట్టాలని, యీ ప్రాంతంలో 15 వందల మందిని వ్యవసాయ కార్మిక సంఘంలో సభ్యులుగా చేర్పించాలని నిర్ణయించారు.

ఆ రాత్రి జరిగిన బహిరంగసభలో రెండువేలమంది ప్రజలు తప్పెట్లతో, [illegible] వాయిద్యాలతో వచ్చి పాల్గొన్నారు. సభకు శ్రీ దొడ్డా దుర్గయ్యగారు అధ్యక్షత వహించారు. సభలో రైతు నాయకులు శ్రీ రాయల వీరయ్య, డి. వాసుదేవరావు, తాళ్ళపల్లి రాములు, వి. సీతయ్యగార్లు ఉపన్యసించారు. [illegible] గార్ల బాలికలు పల్నాటి యుద్ధం బుర్రకథ, ప్రొద్దుటూరువారు నృత్యాలు మొదలగునవి ప్రదర్శించారు.

సూర్యాపేట తాలూకాలో మార్కెట్ ప్రతిష్టంభన

విషమ పరిస్థితిని తొలగించాలని ప్రభుత్వానికి రైతు నాయకుల విజ్ఞప్తి

సూర్యాపేట, మార్చి 9

కమ్యూనిస్టు శాసనసభ్యులు శ్రీ భీమిరెడ్డి నరసింహారెడ్డి, సూర్యాపేట తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ ఉప్పల రంగారెడ్డిగారలు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

సూర్యాపేట తాలూకా వ్యవసాయ మార్కెటులో [illegible], వ్యాపారస్థులకు కొన్ని చిక్కులు ఏర్పడి 12 రోజులుగా మార్కెటు స్తంభించిపోయింది. [illegible] సాగులు చూపెడుతూ [illegible] ఈ పరిస్థితుల వల్ల [illegible] వ్యాపారముంటే [illegible] రైతులు వ్యవసాయానికి [illegible] అవసరాలు తీర్చుకొనే ఈ తరుణంలో మార్కెటులో ఈ పరిస్థితులు [illegible] చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. [illegible] ఇబ్బందని [illegible] వ్యాపారస్థులు [illegible] [illegible] పరిస్థితిని తొలగించాలని కోరుతున్నాం.

స్థానిక సంస్థల బడ్జెట్ పై శాసనసభ చర్చ

హైదరాబాదు, మార్చి 9

స్థానిక స్వపరిపాలన [illegible] రు 69,93,600 వ్యయాన్ని ఆమోదించాలని మంత్రి శ్రీ సంజీవయ్య నేడు శాసనసభలో ప్రతిపాదిస్తూ రాష్ట్రంలోని వివిధ స్థానిక సంస్థలకు ఎన్నికల కార్యక్రమాన్ని వివరించారు. ఆయన ఇలా అన్నారు:

"ఆంధ్ర ప్రాంతంలో ప్రతీ పంచ గ్రామాలకు 99 శాతం పంచాయితీలు ఏర్పడటం పూర్తయింది. అయితే [illegible] పంచాయితీలకు మూడేళ్ళ గడువు పూర్తి అవడంచేత, అన్ని పంచాయితీలకు [illegible] ఎన్నికలు జరపవలసిందిగా ఈ ఉత్తర్వులు జారీ చేశాము. ప్రస్తుత పంచాయితీల కాల పరిమితిని [illegible] సమస్య లేదు.

తెలంగాణా ప్రాంతంలో పంచాయితీలకు [illegible] ఎన్నికలు జరపడం ఏప్రిల్ నుండి ప్రారంభమవుతుంది. [illegible] 1500 పంచాయితీలకు ఎన్నికలు జరుగుతాయి.

[illegible]

హైదరాబాదు సికింద్రాబాదు [illegible] అంతకంటె చాలా తక్కువ. అట్టి పరిస్థితుల్లో దానిని కార్పొరేషన్ అని పిలవడం హాస్యాస్పదంగా ఉంటుంది. ఈ [illegible] జరిగింది రు. 7.5 లక్షల అప్పును ఇవ్వ[illegible] ప్రభుత్వం [illegible] ఉన్నాము. త్వరితగతిని మూడు లక్షలు గ్రాంటు యిదివరకే యిచ్చాం. మరో పది లక్షలు గ్రాంటు యివ్వాలన్న కార్పొరేషన్ ప్రతిపాదనను పరిశీలించుచున్నాము.

వ్యాఖ్యలు-విమర్శలు

ఆర్థికంగా మనదేశం

ఆర్థికంగా మనదేశం ఏ స్థాయిలో వున్నదో చర్చలు జరిగే సందర్భం యిది. ముఖ్యంగా కేంద్ర బడ్జెటు ప్రతిపాదనలు యిప్పుడు చర్చించబడుతున్నాయి. ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ "మొత్తంమీద మన ఆర్థిక విధానం కొన్ని నెలల క్రితంకంటే యిప్పుడు మెరుగుగా వున్నది" అన్నారు. మన ఆర్థిక విధానం నెలలమీద ఆధారపడేదిగాదు. కొన్ని ఆశయాలకూ, లక్ష్యాలకూ కట్టుబడియున్నది. కనుక క్రిందటి నెలకంటే యీనెల మెరుగనే అంచనాకంటే మొత్తంగా ఏ స్థితిరూపంలోనున్నదో గుర్తించడం ఉచితం.

◆ ◆ ◆

వ్యవసాయికోత్పత్తి 1957-58లో అంతకుముందు నాలుగు సంవత్సరాల కంటె తగ్గిపోయింది. అంతకుముందు సంవత్సరం కంటె ఆ యేడు 10 శాతం ఉత్పత్తి తగ్గింది. కాగా ఆహారధాన్యాలలోనే 11 శాతం పడిపోయింది. 58-59 వ సంవత్సరంలో పంటలు మెరుగైనట్లు ప్రస్తుతం అంచనాలు వేస్తున్నారు. ఏమైనప్పటికీ వ్యవసాయోత్పత్తిని ఎగుమతిచేసి ఆ సొమ్ముతో యంత్రాలు దిగుమతి చేసుకోవలసిన మనదేశం వ్యవసాయోత్పత్తిలో అభివృద్ధి లేకపోవడంచేత ఆహార ధాన్యాలనే అపరిమితంగా దిగుమతి చేసుకొని, యంత్రాలు కొనుక్కొనేందుకై విదేశ అప్పులకోసం అమితంగా అర్రులు చాచవలసి వస్తోంది.

◆ ◆ ◆

'58-'59 వ సంవత్సరంలో 27 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి చేసుకోవలసి వస్తుందని ప్రభుత్వం మొదట భావించగా తర్వాత 28 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకోవలసి వచ్చింది. మొత్తం రెండవ ప్రణాళిక కాలంలో రు. 560 కోట్లకు ఆహార ధాన్యాలనే దిగుమతి చేసుకోవలసి వుంటుందని అంచనాలు వేస్తున్నారు.

పారిశ్రామికోత్పత్తిలోకూడా మనదేశం ఆశించిన విధంగా పురోగమించలేకపోతున్నది. పునాది పరిశ్రమలుగా ఉపయోగించవలసిన ఉక్కు పరిశ్రమలు [illegible] కాని మొత్తం పారిశ్రామికోత్పత్తిని గమనిస్తే రెండవ ప్రణాళికాకాలం [illegible] 6 శాతం [illegible] 1956లో 8 శాతం ఎక్కువ పారిశ్రామికోత్పత్తి జరిగింది. కాని 1957 లో ఆ అభివృద్ధి శాతం 3.5 మాత్రమే. కాగా 1958 వ సంవత్సరంలో ఆ రేటు యింకా పడిపోయింది?

◆ ◆ ◆

ఎగుమతి దిగుమతి వ్యాపారంలో కూడా మన లోటు నానాటా పెరుగుతూనే వున్నది. ఎగుమతులకంటె దిగుమతులు 1956-57 లో రు. 460.5 కోట్లు ఎక్కువ కాగా ఆలోటు 57-58 లో రు 580 కోట్లు వరకూ పెరిగింది. 58-59 మొదటి ఆరు మాసాల్లో రు 272 కోట్లు లోటు ఏర్పడింది. యంత్రసామగ్రిని ఎక్కువగా తెప్పించుకోవడం యిందుకు కొంత కారణం. దానితోడు మన ఎగుమతులు తగ్గడంకూడా ఒక కారణం. 56-57 లో కంటె 57-58 లో ఎగుమతులు 6 శాతం తగ్గాయి. 58-59 మొదటి ఆరునెలల లెక్కలను బట్టి ఆ తర్వాత మరొక 5 శాతంవరకు తగ్గినట్లు ప్రభుత్వ మిచ్చిన లెక్కలు తెలుపుతున్నాయి.

◆ ◆ ◆

1957-58 లో అంతకు క్రితం సంవత్సరంకంటె జాతీయాదాయం 2 శాతం తగ్గింది. జాతీయాదాయంలో పెట్టుబడులభాగం మొదటి పంచవర్ష ప్రణాళిక కాలంలో 5 నుండి 7 శాతం వరకు పెరిగింది. రెండవ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండు మూడు సంవత్సరాలలో అది 10 శాతం వరకు పెరిగింది. కాని రానున్న సంవత్సరంలో పెట్టుబడుల భాగం తగ్గుతుందని యిప్పుడు ఆర్థికశాఖ అంచనా వేస్తోంది.

◆ ◆ ◆

ధరలు మాత్రం నానాటి పెరుగుతూనే వున్నాయి. ఇప్పుడే తగ్గే సూచనలు కానరావడంలేదు. రెండవ ప్రణాళికాకాలం మొదటి మూడు సంవత్సరాల్లోనూ టోకు ధరలు 15 శాతం పెరిగాయి. 1959 జనవరిలో కొంచెం తగ్గినా మళ్ళీ ఆ ధరలు పెరుగుతూనే వున్నాయి. జీవన వ్యయసూచిక 1957 లో కంటె 58 లో [illegible] శాతం పెరిగింది. ఆహార పదార్థాల వ్యయాన్ని [illegible] 14 శాతం పెరిగింది.

◆ ◆ ◆

నిరుద్యోగ సమస్య నానాటికి తీవ్రమవుతూనే [illegible] ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి ఆఫీసుల లెక్కలను పరిశీలిస్తే రెండవ ప్రణాళిక ప్రారంభంలో 7 లక్షలమంది రిజిస్టరైన నిరుద్యోగులుండగా ఆ సంఖ్య యిప్పటికి 11 లక్షలకు పెరిగింది. [illegible] 10 లక్షల మంది, గ్రామీణ ప్రాంతంలో 20 లక్షలమంది అదనంగా పనులు దొరకని [illegible] వస్తున్నారు. [illegible] 2 కోట్లమంది [illegible] 2 కోట్ల 70 లక్షల మందికి [illegible] 4½ కోట్లమంది [illegible] 5 కోట్ల 30 లక్షల మందికి [illegible] 15 కోట్లమందికి పనిలేదు. కాని మొత్తం రెండవ ప్రణాళిక 80 లక్షల మందికి [illegible] ఇప్పుడు ఆ లక్ష్యం [illegible] పరిమితమైంది. ఏటా 20 లక్షలకు అదనంగా పనిచూపవలసి యుండగా అయిదు సంవత్సరాలకూ 50 లక్షల మందికి మాత్రమే ఆ అవకాశంవున్నట్లు [illegible].

(సశేషం)

బందరు నియోజకవర్గ ఓటర్లకు స్వతంత్రఅభ్యర్థి విజ్ఞప్తి

బందరు, మార్చి 8

శాసనసభలో ప్రతిపక్షంలో వుండి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎదిరిస్తానని ప్రజాస్వామికం కోసం, సోషలిజంకోసం, ఆర్థిక సాంఘిక అసమానత్వాన్ని తొలగించడంకోసం శాసనసభలో కృషిచేస్తానని బందరు నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న స్వతంత్ర అభ్యర్థి శ్రీ పోతరాజు [illegible]నాచలపతిరావుగారు ఒక ప్రకటన చేశారు.

ఆ ప్రకటనలో ఇలావుంది:

"నేడు ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెసు మంత్రివర్గం అసెంబ్లీలో తనకున్న మెజారిటీబలంతో, ప్రజల ప్రయోజనాలను ఖాతరుచేయకుండా, నిరంకుశ పరిపాలనను సాగిస్తోంది. అధికారయుతా తన ప్రాబల్యాన్ని పెంచుకునేందుకు ప్రభుత్వయంత్రాంగాన్ని దుర్వినియోగపరుస్తోంది. లంచగొండితనం, ఆశ్రితపక్షపాతం, అవినీతి పెచ్చుపెరిగిపోతున్నాయి.

గత రెండు సంవత్సరాల పరిపాలనలో, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం వలన ప్రజల కష్టాలు తీరకపోవు బదులు ఎక్కువవుతున్నాయి. ఆహార ధాన్యాల ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా పెరుగుతున్నాయి. సామాన్య ప్రజలపై పన్నుల భారం విపరీతంగా పెరుగుతోంది. జీవిత వ్యయప్రమాణంతోబాటు జీతాలు పెరగకపోవడం వలన చిన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు, [illegible], మధ్యతరగతి ప్రజలు చాలా బాధలు పడుతున్నారు. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలంలో ఆంధ్రలో పారిశ్రామికాభివృద్ధి సాధించుటలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయి. ప్రాజెక్టుల నిర్మాణాన్ని [illegible] ప్రభుత్వం పూర్తి చేయలేక పోతూంది. పెద్ద ఖర్చుతో కట్టిన ప్రాజెక్టులు ప్రభుత్వ యంత్రంలోని అవినీతి, అసమర్థతవలన గంగపాలవుతున్నాయి. వ్యవసాయ సంస్కరణలను తీసుకొస్తానని పదే పదే చెపుతూ ప్రభుత్వం తన విధానాలవలన కవులుదార్లు తొలగింపబడటానికి, భూముల బినామీ ట్రాన్స్‌ఫర్లు, పంపకాలకు అవకాశమిచ్చింది. నిరర్థకమైన నామమాత్ర వ్యవసాయ సంస్కరణల బిల్లుతో పేదలకు పంచేందుకు భూమి లేకుండా చేస్తున్నది.

ఈవిధంగా మొత్తం ఆంధ్రజాతి సమస్యలనుండి, పేద ప్రజల సమస్యల వరకు, ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోంది. ముఠా రాజకీయాలతో, సంకుచిత కుల తత్వంతో, పరస్పర ద్వేషాలు రెచ్చగొట్టి ప్రజలను ఛిన్నాభిన్నంచేసి రాష్ట్రంలోని వాతావరణాన్ని కలుషితం చేస్తోంది. పక్షపాత వైఖరితో ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజాసామాన్యానికి విరుద్ధంగా ప్రవర్తిస్తోంది.

కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపట్ల ప్రజల అసంతృప్తి వెల్లడిచేసి, కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించేందుకు – స్వతంత్ర అభ్యర్థిగా నేను బందరు నియోజకవర్గంనుండి ఆంధ్రప్రదేశ్ శాసనసభకు పోటీచేస్తున్నాను. శాసనసభలో ప్రతిపక్షంలోవుండి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, ఈ విధానాలవలన కష్టాలకు గురిఅయిన ప్రజలకు అండగా కృషిసల్పడం నా ఆశయం. ప్రజాస్వామికంకోసం – సోషలిజంకోసం, ఆర్థిక సాంఘిక అసమానత్వాన్ని తొలగించడం కోసం శాసనసభలో నేను కృషిచేస్తాను. ఈ క్రింది విధానాలను ప్రభుత్వంచే అమలు జరిపించడానికి శాసనసభలో పోరాటం సాగిస్తాను.

1. ఆంధ్ర దేశ పారిశ్రామికాభివృద్ధి – ప్రభుత్వ రంగంలో కీలక పరిశ్రమల స్థాపన – ప్రయివేటురంగంలో పారిశ్రామిక లాభాలపై పరిమితి.
2. కుటుంబ ప్రాతిపదికపై భూమికి గరిష్టపరిమితి నిర్ణయించి, సత్వరమే అమలుజరిపి, అదనపుభూమిని, బంజరును పేదలకు పంచుట.
3. సామాన్య ప్రజలపై పన్నుల భారం తగ్గించుట.
4. వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు సత్వరమే అమలుజరుపుట.
5. వ్యవసాయ దారులకు గిట్టుబాటుగా వుండేటట్లు పంటలకు ధరలు నిర్ణయించుట.
6. ప్రభుత్వం ఆహారధాన్యాలను ఖరీదుచేసి, తక్కువధరలకు [illegible] డిపోలద్వారా సామాన్యప్రజలకు సరఫరా చేయుట.
7. జీవిత వ్యయప్రమాణపు పెరుగుదల దృష్ట్యా, ఎన్. జి. వోలు, ఉపాధ్యాయులు, చిన్న ఉద్యోగులకేకాన్ని, కరువుభత్యాన్ని తగినంతగా పెంచుటకు ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకొనుట.
8. చేనేత పరిశ్రమకు రక్షణ, సహాయం, మార్కెటింగు సౌకర్యములు కల్పించుట
9. [illegible] పనివారలకు తగు విధంగా జీవనోపాధులు కల్పించుట.
10. మత్స్య పారిశ్రామిక వృత్తిని ఆధారపడే మత్స్య పారిశ్రామికుల సహకార సంఘాలకు, [illegible] మత్స్య పారిశ్రామికులపై విధించబడుతున్న పన్నుల భారము [illegible] ఏకరకమైన వృత్తిపన్నును నిర్ణయించుట.
11. బందరు ఓడరేవు అభివృద్ధికి, పట్టణంలో పరిశ్రమల, విద్యాసంస్థల అభివృద్ధికి కృషిచేయుట.
12. లంచగొండి తనాన్ని, ముఠాతత్వాన్ని, ఆశ్రితపక్షపాతాన్ని అరికట్టి, నీతి నిజాయితీతో ప్రజాసేవకు [illegible] ప్రభుత్వ యంత్రాంగాన్ని [illegible].

ప్రజాస్వామ్య వాదులు, అభ్యుదయ[illegible] కాంగ్రెస్ ప్రభుత్వ [illegible] ప్రజావ్యతిరేక [illegible] దానికి కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ విధానాలను [illegible] ప్రజాస్వామ్యానికి [illegible]"

టెహరాన్, మార్చి 8

అమెరికాతో [illegible] రక్షణ ఒడంబడిక [illegible] ఇరాన్ [illegible] ప్రచారంపై ఘాటుగా [illegible] జరుపుతున్నట్లుగా దీనిని సోవియట్ [illegible]. ఈ వార్తను మాస్కో రేడియో నేడు ప్రసారం చేసింది.

ప్రకాశం జిల్లాలో శ్రీ తరిమెల నాగిరెడ్డి పర్యటన కార్యక్రమం

విజయవాడ, మార్చి 9

కమ్యూనిస్టుపార్టీ నిధివసూళ్ళ సందర్భంలో ప్రకాశంజిల్లాలో [illegible] సభ్యులు శ్రీ తరిమెల నాగిరెడ్డిగారు ఈ క్రిందివిధంగా పర్యటన జరుపుతారని ఆ జిల్లా కార్యదర్శి శ్రీ కడియాల గోపాలరావుగారు తెలుపుతున్నారు:

మార్చి 15 వ తేదీన [illegible], 16 వ తేదీ [illegible], 17 వ తేదీ అద్దంకి.

వ్యవసాయ కార్మికుల కనీస వేతనాలు

ఆంధ్రకార్మికమంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 9

ఈ సంవత్సరాంతంలోగా వ్యవసాయకార్మికులకనీసవేతనాల చట్టాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరింపజేస్తామని కార్మిక శాఖామంత్రి శ్రీ సంజీవయ్య నేడు శాసనసభలో తెలియజేశారు.

కార్మికశాఖ పద్దుపై చర్చకు సమాధానం యిస్తూ కేంద్ర ప్రభుత్వం హైదరాబాదులో ఒక కార్మిక విద్యా కేంద్రం స్థాపించనున్నట్లు మంత్రి తెలియజేశారు. ఇందులో [illegible] గురించి శిక్షణ యిస్తారని అన్నారు. (వి. వి.)

నేటి కాశ్మీరు పరిస్థితి

శ్రీ నెహ్రూతో శ్రీ సాదిక్ సంభాషణలు

న్యూఢిల్లీ, మార్చి 8

కాశ్మీరు ప్రజాతంత్ర జాతీయ మహాసభ అధ్యక్షుడు శ్రీ జి. యమ్. సాదిక్ నేడిక్కడ ప్రధాని నెహ్రూగారిని కలుసుకొని కాశ్మీరులోని నేటి పరిస్థితిని గురించి వివరించారు.

శ్రీ సాదిక్ పత్రికలవారితో మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్, సుప్రీంకోర్టుల అధికారం కాశ్మీరుకు కూడా వెంటనే వర్తింపజేయాలన్న డిమాండ్ నేడు కాశ్మీరు ప్రజలందరి కోర్కెగా పరిణమించినదని తెలిపారు. లోక్‌సభకు కాశ్మీరు నుండి నరాసరి సభ్యులను ఎన్నుకోవాలని కూడా ఆయన కోరారు. ప్రస్తుతం రాష్ట్ర శాసనసభ సిఫార్సుననుసరించి రాష్ట్రపతి ఆయా కాశ్మీరు ప్రతినిధులను లోక్‌సభకు నామినేట్ చేసే పద్ధతి అమలులో వుంది.

శ్రీ సాదిక్ దేశ వ్యవహారాల మంత్రి పండిత పంత్‌ను, రక్షణ శాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్‌ను, కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ, ప్ర. సో. పార్టీ నాయకుడు ఆచార్య కృపలానీ, పార్లమెంటులోని మరికొంతమంది ముఖ్యులను కలుసుకొని కాశ్మీరు పరిస్థితులనుగురించి వివరించారు.

పంచాయితీ ఎన్నికలు

అభ్యుదయ శక్తులతో ఐక్యత

వరంగల్లు కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

హనుమకొండ, మార్చి 5

వరంగల్ తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం [illegible] 10, 11 తేదీలలో [illegible] గ్రామంలో జరిగినది. సమావేశానికి సభ్యులు 40 మంది హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లాకార్యదర్శి శ్రీ తీగల సత్యనారాయణరావు హాజరయ్యారు. రాష్ట్ర పార్టీ మహాసభ నిర్ణయాలను గురించి వివరించారు.

పంచాయితీ ఎన్నికల్లో గ్రామాలలోని [illegible] ప్రజాస్వామ్యశక్తులను ఐక్యపర్చి పోటీ చేయాలని అందుకుగల అవకాశాలను పరిశీలించటానికి 5 గురితో ఎన్నికల కమిటీ నియమించారు. ఈ కమిటీలో శ్రీ పెండ్యాల రాఘవరావు, యల్. వెంకట్రామయ్య, [illegible], టి రాజాకోస్, కే. రాఘవులు గార్లు ఉన్నారు. ఈ కమిటీకి కన్వీనర్‌గా శ్రీ రాఘవరావుగారిని ఎన్నుకొన్నారు.

తర్వాత రాత్రి బహిరంగసభ శ్రీ ఎల్లా నారాయణరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. సభకు 15 గ్రామాల నుండి 6 వేల జనం వచ్చారు. డప్పులు [illegible] గ్రామ గ్రామాల నుండి ప్రజలు చూడవచ్చారు. శ్రీ తీగల సత్యనారాయణరావుగారు జాతీయ, అంతర్జాతీయ రాజకీయ పరిస్థితుల గురించి మాట్లాడారు. తర్వాత శ్రీ పెండ్యాల రాఘవరావు, ఎస్. మోహన్‌రావుగార్లుమాట్లాడారు. తర్వాత గార్ల దళంవారు [illegible] ఓటెవరికి అనే నాటకం, పూర్ణమ్మ – పల్నాటియుద్ధం బుర్రకథలు చెప్పారు.

వేసవికాలంలో టీచర్ల వేతనాలు

ముందుగా పంపవీలులేదని విద్యా మంత్రి

హైదరాబాదు, మార్చి 6

వేసవిసెలవుల జీతాలను ముందుగానే ఉపాధ్యాయులకు పంపడానికి వీలుపడదని, వారివారి యిళ్ళకు మనియార్డర్లు చేయడంలో పరిపాలనా సంబంధమైన చిక్కులున్నాయని విద్యామంత్రి నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

"ఇదివరకు ఈ సౌకర్యం తెలంగాణాలో ఉండేది. దానిని ఎందుకు మాని వేశారు" అని అడుగగా "అది సాధ్యం కాదని" భావించబడిందని మంత్రి అన్నారు.

"అధ్యక్షా! ఉపాధ్యాయులు సెలవుల్లో కాశీ, రామేశ్వరాలు వెళ్లుతూంటారు. అట్లాంటప్పుడు వాళ్ళకు మనియార్డర్లు ఎలా పంపడం?" అని మంత్రి అన్నారు.

శ్రీ పిల్లలమర్రి: ఉపాధ్యాయ లిస్టే చిరునామాలకు ఎందుకు పంపించకూడదు?

ఎన్. జి. వోలపై చర్యలు వెంటనే నిలుపు చేయాలి

ప్రభుత్వోద్యోగుల కార్యాచరణ సంఘం విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 7

ఎన్. జి. వోల సమస్యలు సాధ్యమైనంత త్వరగా [illegible] పరిష్కరించవలసిందిగా, ప్రస్తుత పరిస్థితులను సరియైన దృష్టిలో పరిశీలించవలసిందని ప్రభుత్వోద్యోగుల సంయుక్త కార్యాచరణ సంఘంవారు నేడు ఒక విజ్ఞప్తి చేశారు.

అందులో ఇలా తెలియజేశారు.

"[illegible] వేతనాలు [illegible] మాత్రం కాదు. ఈ కష్టాలను [illegible] పరిస్థితులు [illegible] ఈ బాధలను వారు [illegible] ఉద్యోగుల న్యాయసమ్మతమైన ఆందోళనను [illegible] కార్యాచరణ సంఘం [illegible].

ఫిబ్రవరి 27 వ తేదీన ఉద్యోగులు పని నిలుపుదలకు యత్నించడం, ఆర్థిక మంత్రి యిచ్చిన హామీని పురస్కరించుకొని [illegible] అందరికీ తెలిసిందే. ఆర్థిక మంత్రి ఒక పత్రికా ప్రకటనను చేయడానికి అంగీకరించారు. అందుపై సద్భావ సూచకంగా చర్యను ఉపసంహరించుకొని కార్యాచరణ సంఘం [illegible] ఆర్థిక మంత్రితో సంభాషించిన తరువాత పరిస్థితులు కొంత మెరుగైనట్లు [illegible] ఆ విధంగా చేశాము. అదేసమయంలో మా ఆందోళన కేవలం ఆర్థిక సమస్యలకోసం జరిగినదన్నట్లే, దీనికి రాజకీయాలకూ, రాజకీయ పార్టీలకూ ఏమీ సంబంధం లేదని స్పష్టంచేశాము. ఇది అందరి ఎరిగిన విషయం.

మనం అవలంబించిన విధానాలు న్యాయసమ్మతమైనవి, మనం కోరిన కోర్కెలు సమంజసమైనవి కావటంవల్ల [illegible] కోరుతున్నాము. అందువలన ప్రస్తుత పరిస్థితులు దృష్ట్యా కొంత ఓర్పుగా వుండవలెనని కూడా కోరుతున్నాము. మన జీవిత సమస్యలను [illegible] గుర్తించవలసిందిగా కోరుతున్నాము.

పని నిలుపుదల [illegible] చెప్పినప్పటికీ [illegible] అనేక ప్రాంతాలనుండి ఇటువంటి రిపోర్టులు వస్తున్నాయి. ఈ చర్యలను వెంటనే నిలుపుదల చేయవలసిందిగాను, అందరు తక్షణం ఉత్తర్వులు పంపించవలసిందిగాను కోరుతున్నాం."

సభలు సమావేశాలు

కందుకూరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం యీ మార్చి నెల 11, 12 తేదీలలో [illegible] గ్రామములో జరుగుతుంది. సభ్యులు 10వ తేదీ రాత్రికే [illegible] చేరుకోవాలి. శ్రీ జి. యల్లమందారెడ్డిగారు హాజరవుతారు.

◆

కనిగిరి తాలూకా కమ్యూనిస్టు కౌన్సిల్ సమావేశం చాకిరాల గ్రామంలో యీ నెల 12, 13 తేదీలలో జరుగుతుంది. శ్రీ జి. యల్లమందారెడ్డిగారు హాజరవుతారు. కౌన్సిల్ సభ్యులు 12 ఉదయం 9 గంటలకు, శాఖా కార్యదర్శులు అందరూ 11 ఉదయానికి చాకిరాల చేరుకోవాలి.

◆

కైకలూరు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం మార్చి 11, 12 తేదీలలో కైకలూరులో జరుగుతుంది. 11వ తేదీ పగలు 12 గంటలకు సమావేశం ప్రారంభమవుతుంది.

రేడియో

బుధవారం, మార్చి 11

విజయవాడ

ఉదయము: 6-30 శుభోదయము; 6-40 భక్తిరంజని; 7-0 (తె. వా); 7-15 రుక్మిణీ సౌందరరాజన్: దీక్షితర్ కృతులు (హైదరాబాద్ నుండి రిలే); 7-45 సంగీతశిక్షణ; మధ్యాహ్నం: 12-30 మహిళాసమాజం (హైదరాబాద్ నుండి రిలే); 1-0 కార్మికులకు; 1-30 కిష్టా శ్రీరామశాస్త్రి; 1-50 (తె. వా); 2-0 మా. పా. విద్యార్థులు; 2-30 [illegible] రాజమణి; 3-45 ఉ. పా. విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే); సాయంత్రము: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థులకు; 7-30 పంచరత్న ప్రకాశిక (మద్రాస్ నుండి రిలే); 7-40 శ్రోతలు కోరిన సినిమా పాటలు; 8-0 దేవదాసి సంగీతనాటిక (మద్రాస్ నుండి రిలే); 8-30 విలాయత్ ఖాం: సితార్; 9-15 ఎ. ఐ. ఆర్. వాద్యబృందము; 9-30 కిష్టా శ్రీరామశాస్త్రి; 10-0 [illegible] రాజమణి; 10-30 సమాప్తి.

హైదరాబాద్-బి

ఉదయం: 6-30 సుప్రభాత్; మధ్యాహ్నం: 12-30 విజయవాడ కేలె; 2-10 గేయమాలిక; 2-20 మయూరం, ఎస్. రాజం; 2-50 వాద్య సంగీతం; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థులకు; 7-30 విజయవాడ కేలె; 9-15 లైట్ సంగీత్; 9-30 పర్వతనేని వీరయ్య చౌదరి; 10-30 సమాప్తి.

కర్నూలులో కార్మికుల ప్రదర్శన

కర్నూలు, మార్చి 6

తుంగభద్రా ఇంజనీరింగ్ వర్క్సులో డిస్మిస్ చేసిన ఇద్దరిని వెంటనే పనిలోనికి తీసుకోవాలని కోరుతూ ఈ నెల 1వ తేదీన కార్మికులు ప్రదర్శన చేసి బహిరంగసభ జరిపారు.

సభకు శ్రీ సీలం రామచంద్రయ్య గారు అధ్యక్షత వహించారు. యూనియన్ కార్యదర్శి శ్రీ ముస్తఫాలిఖాన్ గారు ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

"మేనేజిమెంటువారు కార్మికులను నీచంగా మాట్లాడుతూ, మోసాలు, సస్పెన్షన్ల ద్వారాను, అనేకవిధాల రెచ్చగొడుతున్నారు. పంటపొలాలను చూపి ఇద్దరు కార్మికులు నర్సప్ప, పురుషోత్తం గార్లను పనినుండి తొలగించారు. లేబరు డిపార్టుమెంటు చెప్పకుండానే అంటే, దీనిని గురించి కేసు వ్రాసి నాలుగు నెలలైనా ఆలీ గల లేదు. అసలు ప్రస్తుత లేబరు కమీషనరు శ్రీ ప్రభాకరరావు నాయుడుగారు ఈ కంపెనీ ప్రొప్రయిటరు శ్రీ భాస్కరరావు నాయుడుగారికి సోదరుడు. దీనిని అవకాశంగా తీసుకొని మేనేజిమెంటువారు చేస్తున్న అన్యాయాలన్నీ చెల్లుబడి అవుతున్నాయి. లేబరు డిపార్టుమెంటు అసలు ఒకటి వుందా అని సందేహం కలుగుతోంది. హైదరాబాద్ ట్రిబ్యునల్ తీర్పు వ్యతిరేకంగా హైకోర్టులో రిట్ వేయడంవల్ల లేబరు, స్టాఫ్ యూనియన్లు దానిని ప్రతిఘటించారు. దీనిని కార్మికులంతా ప్రతిఘటించవలసిన సమయం వచ్చింది. లేబరు డిపార్టుమెంటు సరియైన చర్యలు తీసుకోకపోతే తగిన కార్యక్రమం మేము అవలంబించవలసి వుంటుంది" అన్నారు. స్టాఫ్ యూనియన్ తరఫున శ్రీ ఎస్. రామయ్య మాట్లాడుతూ ఉద్యోగం, స్కేళ్ళు ఇవ్వడంలో జరుగుతున్న పక్షపాతం అన్యాయాలను వివరించారు. మునిసిపల్ వర్కర్సు కార్యదర్శి రామారావు గారు తమ సానుభూతి సహకారాలుంటాయని ప్రకటించారు.

పాట్నా కాంగ్రెస్‌వాదుల సమావేశంలో శ్రీ మొరార్జీదేశాయి మాట్లాడుతూ దేశం అభివృద్ధి పొందాలంటే భారీ పరిశ్రమలు అవసరమని అన్నారు.

అధిక లాభాపేక్షగల బ్యాంకు యజమానులు

రాజమండ్రి బ్యాంకు ఉద్యోగుల సభలో డాక్టరు రాజబహదూర్ గౌడ్ విమర్శ

రాజమండ్రి, మార్చి 4

"ఈ నాటికీ భారతదేశంలో విదేశీ బ్యాంకులద్వారా డబ్బు విదేశాలకు ప్రవహిస్తోంది. దేశంలో కోటీశ్వరుల అధీనంలో నున్న ఒక్కొక్క బ్యాంకు ప్రజల నుండి సొమ్ము తీసుకొని తమ కుటుంబాల పరిశ్రమలకు అప్పులిస్తున్నాయి. సోషలిస్టు సమాజాన్ని లక్ష్యంగా చేసుకొన్న మన భారతదేశంలో నేడున్న బ్యాంకు పరిస్థితి యిది" అంటూ నిన్న సాయంత్రం యిక్కడ ఎన్. జి. ఓ. హోంలో జరిగిన బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ సభలో ఆంధ్రప్రదేశ్ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు డాక్టరు రాజబహదూర్ గౌడ్ (ఎం. పి.) ఉద్ఘాటించారు.

సభకు శ్రీ చిల్లర సుబ్బారావు గారు అధ్యక్షత వహించారు.

శ్రీ గౌడ్ తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

ఈ నాడు సోషలిజం జపమంత్రమయింది. సోషలిజం కావాలంటే వ్యక్తుల గుత్తాధిపత్యం మారాలి కదా! పనివారు జీతాలు పెంచమంటే 'మీరు జాతీయదృక్పథాన్ని అలవర్చుకోండి. జాతీయ నిర్మాణంలో భాగస్వాములు కండి' అనే జాతీయ ప్రబోధాలు చేస్తున్నారు. అయితే యీ జాతీయ ప్రబోధాలు చేస్తున్నవారు అనుసరిస్తున్న విధానమేమిటి?

బొంబాయినుండి లండన్‌కు డబ్బు ఎగిరి వెళ్ళిపోతుందని గాంధీజీ అనేవారు. మన స్వాతంత్ర్యం వచ్చి 11 సంవత్సరాలు గడిచాక యిప్పుడు జరుగుతున్నదేమిటి? నేటికీ విదేశీ బ్యాంకుల ద్వారా దేశంనుండి డబ్బు బైటకి ఎగిరిపోతోంది. జాతీయవాదులు యీ మాట చెప్పరు. ఇంకా చెప్పాలంటే యీ దేశంలో ప్రతి ఒక్క కోటీశ్వరుని అధీనంలోనూ ఒక్కొక్క బ్యాంకు వుంది. ఈ బ్యాంకులలో నేడున్న ప్రైవేటు డిపాజిట్లు మొత్తం 15 వందల కోట్ల రూపాయలు. ఈ బ్యాంకులు సామాన్యులకు అప్పు ఇవ్వవు. భారత లక్ష్మి బ్యాంకు, సెంట్రల్ ఇండియన్ బ్యాంకు, కెనరా బ్యాంకు యివన్నీ తమ తమ బంధువర్గాల అధీనంలో నున్న పరిశ్రమలకు పెట్టుబడులిస్తాయి. వ్యక్తి సంపదను సమష్టిపరం గావించే బదులు సమష్టిసంపదను వ్యక్తిసంపదను చేయడమే నేటి మన జాతీయవాదుల సోషలిజం అసలు స్వరూపం.

ఉత్పత్తిదారునికీ, కొనుగోలుదారునికీ గాకుండా వర్తకునికే లాభంకలుగచేసే నేటి బ్యాంకుల వ్యవస్థ మారాలి. కష్టించేవారికి సౌఖ్యం కావాలి.

ఏలూరులో

ఏలూరు పట్టణ బ్యాంకు ఉద్యోగులు ఈ నెల 4వ తేదీ శ్రీ వి. నారాయణ (ఆంధ్రా బ్యాంకు) గారి అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటుచేశారు. డాక్టర్ రాజబహదూర్ గౌడ్ ప్రసంగించారు.

బ్యాంకు ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి శ్రీ జానకిరామారావుగారు శ్రీ గౌడ్ గారిని సభ్యులకు పరిచయంచేస్తూ ఏలూరు బ్యాంకుపనివారల స్థితిగతులను వివరించారు. సమావేశానికి చాలామంది పనివారలు విచ్చేశారు. తేనీటి విందు అనంతరం డాక్టర్ గౌడ్ తన సందర్శన కార్యక్రమంలో బ్యాంకు పనివారలు నిర్వహించవలసిన [illegible] తన సందర్శన అనుభవంగా విపులీకరించారు.

ఆయన ఇలా అన్నారు: "ఆంధ్రప్రదేశ్ బ్యాంకు పనివారలలో కొంతవరకు చైతన్యం, కొన్ని చోటుల అక్కడక్కడా వున్నది. కాని మన సందర్శన చేసిన ప్రాంతాలలోని ఉద్యోగులలో పట్టుదలగల సంఘ నిర్మాణం కావాలని ఐక్యంగా వుండాలనే వాంఛ పుట్టలేదు. [illegible] బ్యాంకు [illegible] ఈ సంఘానికి తన జీవితాన్ని అర్పించుకుంది. ఈ అవార్డు బాగానే [illegible] అని కొన్ని భాగాలను కట్టుదిట్టం చేయాలని బ్యాంకు యజమానులు ఆందోళన ప్రారంభించారు. సర్వీసు స్థితిగతులు మార్చాలని, [illegible] బ్యాంకు యజమానులు చాలా విధాల ప్రయత్నిస్తున్నారు. ఇంతవరకు పొందిన అవార్డును అతి కష్టంమీద పనివారలు పొందగలిగారు. దానిని నిలబెట్టుకోవడానికి సర్వీసు స్థితిగతులను మెరుగు పరచుకోవడానికి పనివారలు తమ సంఘ నిర్మాణాన్ని శక్తివంతం చేయాలి, ఐక్యతతో బ్యాంకు పనివారల ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలి. అప్పుడే మీ కోర్కెలు న్యాయంగా సాధ్యం.

ప్రస్తుతం అమల్లోవున్న 'అవార్డు' పనివారలకు తృప్తి కలిగించే దానిగా లేదు. ఈ విషయమై కేంద్రప్రభుత్వం కూడా యిదివరలో [illegible] యిచ్చారు. తిండి–బట్టలూ పనివారల నిత్య జీవితావసరాలకు సరిపడా జీతాలు పెంచాలి. 'మెరుగైన' అనే పదము యివ్వబడినది. ఆంధ్రలో ప్రారంభమైన పనివారల జీవితభద్రత సంస్థ ఉద్యోగులకు జీతాలు యిస్తున్నారు. ఎన్. జి. ఓ.లను ఎంత జీతమిస్తే వారిమీద ప్రభుత్వం కార్యక్రమం [illegible] శ్రీ వెంకటరత్నం గారిలో మాస్ [illegible] విజయవాడలో వారి సమస్యలు, జీతాల అనంతరమే వారికి కొన్ని సదుపాయాలను ప్రభుత్వం కూర్చింది.

బ్యాంకుల వ్యాపారం అధికంగానే వుంది. డిపాజిట్లు పెరిగినవి. వ్యాపారంలో వృద్ధి కనిపిస్తూంది. కనుక బ్యాంకు పనివారలు తమ కనీస అవసరాలకై కోరుతూవున్న కోర్కెలు న్యాయమైనవి, సమర్థనీయమైనవి.

గత సంవత్సర బడ్జెటు సమావేశ కాలంలో ధరలు క్రమంగా తగ్గుతవని మంత్రులు చెప్పారు. కాని ధరలు కనీసం నిలకడగానైనా వుండక పెరిగినవి. జీవితావసర వస్తువుల ధరలకు పనివారల జీతాలకు పొంతనలేదు. ప్రభుత్వ లెక్కలు లోపభూయిష్టమైనవన్న సంగతి అందరికీ తెలిసిందే; వారి లెక్కల ప్రకారం చూచినా జీవనవ్యయం పెరిగింది. జీతాలు పెంచితే వస్తువుల ధరలు పెరుగుతవనే దురభ్యాసాన్ని తెస్తున్నారు. ప్రభుత్వ చట్టాలను, అధికారాలను ఉపయోగించి ధరలను అదుపులో పెట్టవచ్చు; కాని ప్రభుత్వం అందుకు సిద్ధంగాలేదు. ధరలను నిర్ణయించేది ప్రభుత్వంకాదు; గుత్తపెట్టుబడిదారులే అని చెప్తున్నారు. జాతీయ పునర్నిర్మాణంకోసం పనికివలసిన వున్న నిలువలు ప్రభుత్వానికి కావాలి గనుక జీతాలు ఎక్కువ అడగవద్దని సలహాలిస్తున్నారు. కనీస అవసరాలకే చాలనంతే ఖర్చు తగ్గించుకోమనడంలో అర్థంలేదు.

ప్రభుత్వ దృష్టిలో దేశాభివృద్ధి అంటే విలాసవస్తువుల ఉత్పత్తిసంఖ్యలో పెరుగుదల మాత్రమే; పెట్టుబడిదారుల దృష్టిలో అభివృద్ధి అంటే లాభాలు అధికలాభాలు! దేశపునర్నిర్మాణంలో పాత్రను నిర్వహిస్తున్న పనివారల సౌకర్యాలు కాని దేశాభివృద్ధిలో భాగమనే వివేకం మాత్రం కనిపించడం లేదు. పనివారలలో స్కేళ్ళు సరసమైనవి. పెద్ద బ్యాంకులవారు ఎక్కువ జీతాలు యిచ్చే వాళ్ళన్నాము; చిన్న బ్యాంకులు వాటికొరకు మనకు బతకే జీతాలు పెంచాలన్నాము. ట్రిబ్యునల్ సమావేశంలో నిర్ణయించబడిన 'జాతీయ కనీసవేతనం' ప్రతివారికీ చెల్లించవలె అని చెప్పాము. పెరుగుదలలను అనుసరించి జీతాలు నిర్ణయించబడాలి. ప్రమోషన్లు ఒక శాస్త్రీయమైన పద్ధతి ప్రకారం జరగాలి; అధికారుల ఇష్టాయిష్టాలబట్టి జరగరాదు. సరదా సెలవులు కోర్కెలు అక్కడే తేడు. మూడుపద్ధాలవారు కలసి పోరాడినప్పుడే దేశాభ్యుదయం సాధ్యమౌతుంది. సామ్యవాద సమాజ నిర్మాణం సాధ్యమౌతుంది. కనుక అవసరాలనుబట్టి, మన సమస్యలను పరిష్కరించుకుందాం."

భీమవరంలో

భీమవరం, మార్చి 4

భీమవరం పట్టణంలో ఈ నెల 1న బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం జరిగింది. సభకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యాంకు యూనియన్ అధ్యక్షులు శ్రీ యస్. ఆర్. నరసింహంగారు అధ్యక్షత వహించారు.

పట్టణంలోని వివిధ బ్యాంకులకు సంబంధించిన ఉద్యోగులు, ప్రభుత్వ కార్యాలయాలు, ఎన్. జి. ఓ.లు, ఇతర ప్రజాసంఘాల ప్రతినిధులు సభకు వచ్చారు.

డాక్టర్ రాజబహదూర్ గౌడ్ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ నిర్మాణావశ్యకతను గురించి నొక్కి చెప్పారు. యూనియన్ నిర్మాణానికి ఎదురయ్యే సాంకేతిక బాధకాలను కూడా వివరించారు.

శ్రీ ఎ. శ్రీరామశాస్త్రి గారు వందన సమర్పణ చేశారు.

అదిలాబాద్ కళాశాల ప్రభుత్వ స్వాధీనం

హైదరాబాద్, మార్చి 5

అదిలాబాద్ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ నిర్వహణను ప్రభుత్వం తీసుకోవాలని నిర్ణయించింది. ఆ కళాశాల పేరును 'గవర్నమెంటు ఆర్ట్సు అండ్ సైన్సు కాలేజీ'గా మారుస్తారు.

కమ్యూనిస్టుపార్టీ నిధి సేకరణ

తూ. గో. జిల్లాలో శ్రీ గోపాలన్ పర్యటన కార్యక్రమం

రాజమండ్రి, మార్చి 8

కమ్యూనిస్టుపార్టీ నిధి సేకరణ సందర్భంగా అఖిలభారత కమ్యూనిస్టు నాయకులు శ్రీ ఎ. కె. గోపాలన్, [illegible] జిల్లాలో ఈ దిగువ విధంగా పర్యటిస్తారు.

శ్రీ ఎ. కె. గోపాలన్‌గారి కార్యక్రమం:

మార్చి 23 సామర్లకోట, 24 సామర్లకోట సభానంతరం కొత్తపల్లి (పిఠాపురంతాలూకా) పార్టీ సభ్యుల, సానుభూతిపరుల సమావేశం, 24 సాయంకాలం 6 గంటలకు కాకినాడలో బహిరంగసభ, 25 రామచంద్రపురం తాలూకా, 26 అమలాపురం తాలూకా.

ఆయా తాలూకాల పార్టీ కార్యదర్శులు జిల్లాలో నాయకుల వెంటవుండి కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కమ్యూనిస్టు సమితి విజ్ఞప్తి చేస్తోంది.

తాలూకాకు ఒక్క బహిరంగసభ కంటె ఎక్కువ ఏర్పాటుచేయరాదని కోరుతోంది.

పశ్చిమగోదావరిజిల్లాలో

పశ్చిమ గోదావరిజిల్లాలో శ్రీ పి. టి. పున్నూస్, శ్రీ తరిమెల నాగిరెడ్డి, శ్రీ మాకినేని బసవపున్నయ్యగార్ల పర్యటన కార్యక్రమం ఈ దిగువ విధంగా వుంది:

శ్రీ పి. టి. పున్నూసగారి కార్యక్రమం

మార్చి 15 ఏలూరు, 16 భీమవరం, 17 పాలకొల్లు.

శ్రీ తరిమెల నాగిరెడ్డిగారి కార్యక్రమం:

మార్చి 19 తాడేపల్లిగూడెం తాలూకా, 20 నరసాపురంతాలూకా, 21 తణుకు తాలూకా.

శ్రీ మాకినేని బసవపున్నయ్యగారి కార్యక్రమం:

మార్చి 25 నిడదవోలు, 26 పోలవరంతాలూకా, 27 చింతలపూడి.

మాడుగుల బోర్డు ఎన్నికలు

కమ్యూనిస్టుల విజయం

మాడుగుల, మార్చి 7

మాడుగుల పంచాయితీ ఎన్నికలు నిన్న జరిగాయి. తొమ్మిది స్థానాలకు ఆరు స్థానాలను కమ్యూనిస్టులు గెలుచుకొన్నారు.

కొడికలపూడి బోర్డు

ఒంగోలు, మార్చి 8

ఒంగోలుతాలూకా [illegible] కొడికలపూడి గ్రామ పంచాయితీకి యీ క్రింది సభ్యులు కమ్యూనిస్టుపార్టీ సానుభూతిపరులు ఎన్నికైనారు.

శ్రీయుతులు కోవి అనంత సుబ్బారావు, పొలిబోయిన చినవెంకటేశ్వర్లు, మేకల మల్లారెడ్డి, ఉప్పలపాటి హనుమంతరావు, [illegible] సోమయ్య, బందెల సుబ్బరామయ్య, [illegible] అప్పారెడ్డి, [illegible] వీరయ్య (హరిజనుడు)

భూసంస్కరణల వారోత్సవం

కుప్పం తాలూకాలో

కుప్పం, మార్చి 8

భూసంస్కరణల వారోత్సవము సందర్భముగా చిత్తూరుజిల్లా కుప్పం తాలూకాలో 28 కమ్యూనిస్టు కార్యకర్తలు 170 మైళ్ళు పర్యటించి, 15 ముఖ్యకేంద్రాలలో భూసంస్కరణల ఆవశ్యకతను వివరించారు. తాలూకా కమ్యూనిస్టు నాయకులు ఫిబ్రవరి 14వ తేదీనుండి గుడిపల్లి, పొనుగుపల్లి, గుద్దెనాయనపల్లి, పైపాళ్యం, పలమనేరు, పెద్దూరు, దాసేగౌనియూరు, రాళ్ళ బూదుగూరు, మునిగల్లు, శాంతిపురం, ఖిల్లా మొదలగు గ్రామాలలోను, రామకుప్పం గ్రామములోను, భూసంస్కరణలను గురించి, వ్యాపార పంటలపై అధిక పన్నులను గూర్చి ప్రచారం చేశారు.

ఫిబ్రవరి 20వ తేదీ కుప్పం గ్రామములో 25 సైకిళ్ళపై ఎర్రజెండాలతో ఊరేగింపు జరిగినది. మరుసటిదినం సాయంత్రము బహిరంగసభ జరిగినది. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీయుతులు [illegible], ఎ. పి. మునిరెడ్డి, [illegible], యస్. నారాయణరావు, జి. వి. రామచంద్రయ్య మొదలగు వారు భూసంస్కరణలు, వ్యాపారపంటలపై పన్నులు, కేరళ కమ్యూనిస్టు పరిపాలన

నిజాం షుగరు ఫ్యాక్టరీ డిపోల్లో మోసాలు

బోధన్, మార్చి 6

బోధన్ తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ వేమూరి [illegible]గారు యిలా వ్రాస్తున్నారు:

1957-58 సీజనులో పంట కొనుగోలు కాటాలవద్దనున్న గుమాస్తాలు తప్పుడు తూకంవేసి యిచ్చినటువంటి రసీదులు, మిగిల్చిన చెరకును [illegible] ఫ్యాక్టరీ డిపోలలో సహకారుచేస్తూ వుండగా రైతు సంఘ కార్యకర్తలు అప్పటికప్పుడు పట్టుకొని రిపోర్టు చేశారు. ఇటీవల మే జరిగిన అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలలో వారిని ఏ కాటాలవద్ద నియమించారని ఈ ప్రశ్న వేశాను. కాని మళ్ళీ యీ సీజను లోగడ గుమాస్తాలలో ఒకరు పంటరైతు కాటాలవద్ద నియమించబడ్డారు. అతను తిరిగి తన మామూలు పని చేస్తున్నాడు. జనవరిలో మేనేజరుకు ఈ విషయం తెలుపుతూ డిపోలో రైతుసంఘ ప్రతినిధి వుండేందుకు తూకం లెక్కలు వ్రాసుకోనేందుకు పర్మిషన్ యివ్వవలెనని రైతు సంఘం కోరింది. దానికి వారు సమాధానం యివ్వక సరిగా తూకం వేయించుకొనేందుకు, పాసు బుక్కులో సరిగా వ్రాయించుకొనేందుకు రైతులకు స్వేచ్ఛ యివ్వబడిందని మాత్రం జవాబిచ్చారు. కాని అక్కడి గుమాస్తాలు తమ లెక్కలు యివ్వరని చెప్పారు. అవినీతి నిరూపించబడిన గుమాస్తాలను పనిలోనుండి తొలగించాలి. మేనేజరు అవకాశం యివ్వకపోవడం శోచనీయం.

రైతులకు అన్యాయం జరుగకుండా వుండటానికి ఆటోమాటిక్ కాటాలు కావాలనేది రైతుల ఆందోళన. గత సంవత్సరమే అని ఫ్యాక్టరీకి తెల్పించినా వాటిని ఎందుకు వాడటంలేదో తెలియటంలేదు. వెంటనే ఆటోమాటిక్ కాటాలను తెప్పించి సీజనుకైనా బిగించే ఏర్పాటు చేయాలి.

విజయవాడలో పాలపొడి ఫ్యాక్టరీ

శాసనసభలో ప్రశ్నోత్తరాలు

హైదరాబాద్, మార్చి 6

విజయవాడలో పాలపొడి ఫ్యాక్టరీని ఏర్పాటు నిర్మించనున్నారని ఆంధ్రప్రదేశ్ శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డి ప్రశ్నించగా అందుకు వ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి సరైన సమాధానం చెప్పలేకపోయారు.

ఈ విషయమై ఖరారు ఆహార సంస్థ ప్రతినిధులు విజయవాడ సందర్శించనున్నారని, ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి 20 నుండి 25 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందనిమాత్రం మంత్రి చెప్పారు.

క్రిమి సంహారక మందుల ఫ్యాక్టరీ

సోవియట్ నిపుణుల బృందం సిఫార్సు చేసిన క్రిమిసంహారక మందు లను, శాస్త్రీయ పరికరాలను తయారుచేసే ఫ్యాక్టరీని హైదరాబాదులో నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించిందని శ్రీ కాశిరెడ్డి గారడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి చెప్పారు.

కాస్టిక్ సోడా ఫ్యాక్టరీ

ఆంధ్రప్రదేశ్‌లో కాస్టిక్ సోడా (క్షారలవణం) పరిశ్రమను నెలకొల్పేందుకు ఒక ప్రయివేటు సంస్థకు లైసెన్సు యివ్వవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసిందని, ఫాక్టరీ మంత్రి పరిశీలనకు అవసరమైన స్థలము తెచ్చిన సర్టిఫికేటును ఆ సంస్థ పొందిన వెంటనే లైసెన్సు యివ్వడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా వుందని శ్రీ కాశిరెడ్డి అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి తెలియజేశారు. (వి.వి.)

కర్నూలు విద్యార్థి ఫెడరేషన్

కర్నూలు, ఫిబ్రవరి 27

ఈ రోజు మధ్యాహ్నం రెండు గంటలకు జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యవర్గ సమావేశము విద్యార్థి ఫెడరేషన్ కార్యాలయములో జరిగినది. ఎ. శ్రీరాములు అధ్యక్షత వహించారు.

వేసవి కాలపు సెలవుల్లో విద్యార్థి కార్యకర్తలందరూ పలు రకాల విద్య మొదలగు అభ్యుదయ కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. రాజమండ్రిలో జరుగు విద్యార్థి, యువజన ఉత్సవాలలో సాధ్యమైనంత ఎక్కువ మంది ప్రతినిధులను పంపేందుకు కృషి చేయాలని కూడా నిర్ణయించారు.

యస్. యస్. యల్. సి విద్యార్థులకు ఈ సంవత్సరం హిందీని నిర్బంధం చేయరాదని, కళాశాలల్లో ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరగాలని [illegible] ఆమోదించారు.

[illegible] గురించి ప్రసంగించారు. సుమారు వెయ్యి మంది ప్రజలు హాజరయ్యారు.

ఉభయ సభల ప్రశ్నోత్తరాలు

హైదరాబాద్, మార్చి 6

నిన్న శాసనసభలో శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ గారు అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, ఒకటి నుంచి [illegible] ప్రజల నుండి, [illegible] నుండి వసూలు చేసే అప్పుడు [illegible] నిజంగా చెప్పారు. అప్పు జమకట్టడంగాని బంటి జప్తు చేయబోవటం లేదన్నారు.

శ్రీ ఎ. నరసింహారావుగారి ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబు చెబుతూ, వరంగల్లులో గాంధీ ఆస్పత్రిలో రు. 9.18 లక్షలు ఖర్చుతో 200 మంచాలుగల ఆస్పత్రి నిర్మాణానికి [illegible] ఆరోగ్యశాఖాధికారి ప్రతిపాదన చేశారన్నారు.

శ్రీ యస్. నారాయణప్ప గారు వేసిన ప్రశ్నకు జవాబు చెబుతూ వ్యవసాయ మంత్రి, అనంతపురం జిల్లాలో ఈ సంవత్సరంలో పనిచేల రూపాయల ఖర్చుతో వివిధ గోదాములకు, పశువుల ప్రదేశాలను నిర్మించడం జరిగిందన్నారు.

శ్రీ యస్. బి. కె. ప్రసాద్ (కమ్యూ) అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ, స్థానికసంస్థలమంత్రి, నిజాంసాగర్ సేద్యపుకాలువ పథకానికి ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో రు 28 లక్షలను కేటాయించడం జరిగిందని, రైతులు నేటి సొమ్ము కేటాయించబడలేదని చెప్పారు.

నిన్న శాసనమండలిలో ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ విద్యామంత్రి, నిన్నటి విద్యాసంస్థలకు కాలేజీ, హైస్కూలు లెక్చరర్లకు జీతాలు ప్రాప్తిగా కట్టె చెల్లించేది తోకల్యాన్ని 1958 – 59 నుండి ఆయిదు సంవత్సరాల వరకూ హైస్కూలు లెక్చరర్ల విద్యార్థులకు వర్తించ జేయబడిందన్నారు.

శ్రీ గుమ్మడి రామారావుగారు (సోష.) వేసిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి, జిల్లాబోర్డుల పాలనక్రిందగల విజయవాడ, గుంటూరు, నెల్లూరులలోని క్షయ ఆస్పత్రులను ప్రభుత్వం తీసుకోవాలన్న విషయం ప్రస్తుతం ప్రభుత్వ ఆలోచనలో ఉందన్నారు.

ఆహారధాన్యాల వ్యాపారానికి లైసెన్సు యిచ్చే పద్ధతివల్ల కొనుగోలుదారుకు ప్రయోజనం ఉంటుందని, వర్తక ప్రయోజనాలు ఉంటాయని, ప్రస్తుతం వ్యాపారస్తులపై ప్రభుత్వానికి అధికారం ఎక్కువ వుందని వ్యవసాయమంత్రి, శ్రీ డి. వి. సుబ్బారావు గారడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి గారు అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి సమాధానమిస్తూ ఏలూరు, పేమూరు (తెనాలి తాలూకా)లలో పాఠశాలలు రాబోయే సంవత్సరం ముగ్గురు టీచర్లు మరలంటూ లేరని అన్నారు. మూడు వేల పంటలే ఏలూరు హైస్కూలు ఈవినింగ్ కాలేజీని ప్రభుత్వపక్షాన తీసుకునేటట్లైతే ఆ నిబంధనలు మొదలైన మరో ప్రశ్నకు, తనకు ఆ సమాచారం తెలియదన్నారు.

శ్రీ వై. ఈశ్వరరెడ్డిగారు (కమ్యూ) ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, టీకొట్టి పనాదిగం లేదు అది పరిశీలించి సమస్య చేస్తున్నారు.

శ్రీ బోడెపు సుబ్బారావుగారి ప్రశ్నకు సహకారమంత్రి జవాబిస్తూ, తెనాలి 'సెంట్రల్ కో–ఆపరేటివ్ బ్యాంకు' 'మధిరవరాల ఎగ్రికల్చరల్ కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ'లోరిన అప్పును నిరాకరించడం విచారకరమని అన్నారు.

కాంగ్రెసు పార్టీలో మరిద్దరి చేరిక

హైదరాబాద్, మార్చి 6

కేసరవల్లిస్టు పార్టీలో ఉంటూవచ్చిన శ్రీ గోపాలరావు, శ్రీవారిజాల గోపాలకృష్ణయ్యగారి స్వతంత్ర గ్రూపులో ఉంటూవచ్చిన శ్రీ మాధవరావుగార్లు కాంగ్రెస్ పార్టీలో చేరారని నిన్న శాసనసభలో స్పీకరు ప్రకటించారు. దీనితో ఇప్పుడు కాంగ్రెసు పార్టీ సంఖ్య 201.

తణుకు రిక్షాలగాదా పరిష్కారం

తణుకు, మార్చి 8

తణుకులో రిక్షావర్కర్సు యూనియన్ కార్యకర్తలపై ఫిబ్రవరి 17వ తేదీ జరిగిన సమ్మె సందర్భంగా యజమానులకూ వర్కర్సుకూ ఏర్పడిన వివాదాలను పట్టణంలోని పార్టీల వారు పరిష్కరించారు.

రాజీషరతులు ఇవి: నరసాపురం ఎ. ఎస్. పి. సమక్షంలో జరిగిన రాజీషరతులను యజమానులూ, వర్కర్సు ఉ. ఉ. తప్పకుండా అమలు జరపాలి. వర్కర్సు, యజమానుల సంఘాలు ఎవరివారే స్వతంత్రంగా పనిచేయించుకోవాలి.

యజమానులు వర్కర్సు కలసి కాయితలో ఈ పంచాయితీ కమిటీవారిని పరిష్కరించుకోవాలి.

శ్రీయుతులు వి. వి. యస్. శర్మ (సహాయ వేతన్నా), మార్తపూడి నూకన్న, తోటకూర సుబ్బారావు, బండారు శివరామ్,

---

దీని రాకపోకలను, నిర్వహణ పర్యవేక్షణ జయరావు, కలకా సత్యనారాయణ, [illegible] కాంగ్రెస్, కమ్యూనిస్టు, సోషలిస్టుపార్టీల ప్రతినిధులున్నారు.

లేఖలు

మధిరతాలూకాలో కరువు

మహాశయా,

మధిరతాలూకాలో గత సంవత్సరం వర్షాభావంవల్ల [illegible] కరువు ప్రాంతాలలో వాణిజ్యపంటలు సరిగ్గా పండలేదు. ఈ సంవత్సరం అతివృష్టి వల్ల సమస్యలు తలెత్తాయి. [illegible] ఆ తర్వాత నాలుగు వారాలు కురిసిన వర్షం వల్ల పంటలు దెబ్బతిన్నాయి. ఈ వర్షాలలో పత్తి, మిర్చి పంటలు తుడిచిపెట్టుకుపోయాయి. మొక్కజొన్న, వరి పంటలు అమ్ముకుందామనుకుంటే సరైన ధర రావటంలేదు. ఏమి చేయాలో దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది. మిర్చికి రు. 150 వరకు కొని చేయవలసి వచ్చింది. చేసినా ఎలాంటి ఫలితమూ లేదు. తెలంగాణా వర్షాలకు తోడు 1 కి ఇన్సూరెన్సు [illegible] కాలేదు. దీనికి కౌలు పెట్టి పండించిన రైతులు, కౌలుదారులు బాకీలు పడినారు. ఇంతేగాక ఈ ప్రాంతాలలోని పంటలు, చిన్న చెరువుల క్రింద పండిన ధాన్యము చేతికి వచ్చేవి.

ఈ పరిస్థితి చూచి పెట్టె ప్రాంతాల లోని రైతాంగము, వ్యవసాయకూలీలు చాలా దీనావస్థలో వున్నారు. పశువులకు పశుగ్రాసం కరువైనది. పెట్టుబడిదారుల బాకీల వసూళ్ళ వత్తిడి ఇంతేగాక ప్రభుత్వ రుణాలు, శిస్తులు వసూలుచేస్తున్నారు. ఈ పరిస్థితిలో ప్రజలు 'కరువు' అని బాధపడుతూ వున్నారు. వ్యవసాయ కూలీలు కూడా పనులు దొరకక వలసపోతూ వున్నారు. నాగులవరం [illegible] యీ సంవత్సరం పంటలు పోయినవని లోగడ యిచ్చిన గింజలను ఎవ్వరూ చెల్లించలేకున్నారు. సహకారసంఘాలు ప్రజలకు రుణాలు గానీ, తోడ్పాటు గానీ అందించక ఉండుటచే ప్రజలు సమస్యలను ఎదుర్కొంటూ వున్నారు; ఇట్టి పరిస్థితిలో ప్రజల యిక్కట్లను పరిష్కరించే మార్గము ప్రభుత్వం చూపవలసివుంది.

అందుకు చేపట్టవలసిన కర్తవ్యాలు ఇవి:

ప్రతి 500 జనాభాకు ఒక గ్రామానికి ఒక చౌకడిపో స్థాపించాలి. ప్రభుత్వ రుణాలు వసూలుచేయుట వాయిదా వేయాలి. ప్రభుత్వం రైతాంగానికి తక్కావీ రుణాలుయివ్వాలి. వ్యవసాయ కూలీలకు పని చూపాలి.

సూరాజ్యం [illegible],
మధిర తాలూకా రైతుసంఘ
ప్రధాన కార్యదర్శి.

వావిలేటిపాడు గ్రామానికి పంచాయితీ

మహాశయా,

పెందుర్తి తాలూకా [illegible] పంచాయితీ బోర్డులో యీ క్రింది గ్రామములు కలిసివున్నవి: వావిలేటిపాడు, చింతలపాలెం, దొంగలూరు, బిలుకలపాడు, పాతలేటిపాడు. వావిలేటిపాడు జనసంఖ్య 1400 వందలకు పెరిగియున్నది. భూమిశిస్తుసుంది వచ్చే ఆదాయము 7 వేలు. అలాగే పై గ్రామములన్నిటికీ ఇంతకు ఎక్కువగా జనసంఖ్య గలిగి పై మొత్తము నకు పెద్దకశిస్తు చెల్లిస్తున్నది యీ బోర్డు పై గ్రామములకు చేయగలిగిన సౌకర్యములలో ఏ ఒక్కటీయు చేయలేదు. ఈ ఊరి ప్రజలకు అందుబాటులో లేదు. కాన ప్రభుత్వమువారు వెంటనే వావిలేటిపాడు గ్రామమును ప్రత్యేక పంచాయితీగా ఏర్పాటు చేయవలెనని కోరుచున్నాను.

ఆప్రాల వెంకటనరసింహం,
గ్రామశాఖ కార్యదర్శి, వావిలేటిపాడు.

విద్యుచ్ఛక్తిలేక విద్యార్థుల అవస్థలు

మహాశయా,

విజయవాడలోని ప్రభుత్వ కళాశాల మాచవరంలో వుంది. చాలా ఆ కళాశాలలో చదివే విద్యార్థులలో 400 మంది మాచవరంలోనే వుంటున్నారు.

ఇప్పుడు విద్యార్థులందరికి పరీక్షలు దగ్గరపడ్డాయి. ఇదే సమయంలో మునిసిపల్ ఎలక్ట్రికల్ సప్లయ్ క్రిందవుంటే మాచవరంలోని భాగంలో గత పక్షంరోజులుగా ప్రతిరోజు రాత్రి 8 గంటలు 11 గంటలమధ్య కరెంటుపోయి లైట్లులేక విద్యార్థులు బాధపడుతున్నారు.

ఎన్ని కంప్లయింట్లు వెళ్ళినా అధికారులు ఖాతరు చేయడంలేదు. రేపు పరీక్షలకు వెళ్ళబోయే విద్యార్థులు ఎలా చదవటమూ అని ఆందోళనపడుతున్నారు.

వి. కె. కొంగ్రాముతిశెట్టి,
పట్టణవిద్యార్థి ఫెడరేషన్, విజయవాడ.

[illegible] తాలూకా ఇందుకూరుపేట గ్రామ యువజనులు 60 మంది సమావేశమై గ్రామ యువజనసంఘ కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. దీనికి అధ్యక్షులు శ్రీ మామిడాల నరసింహులు, ఉపాధ్యక్షులు శ్రీ పేట వెంకయ్య, కార్యదర్శి శ్రీ కళ్యాణం వెంకటేశ్వర్లు.

ఉపాధ్యాయుల వేతనాలు

ప్రభుత్వ వైఖరిపై విమర్శ

హైదరాబాద్, మార్చి 6

ఉపాధ్యాయుల వేతనాలు పెంచడంలో యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ కేంద్రప్రభుత్వము ఇచ్చిన సహాయాన్ని వినియోగించుకోలేక పోతున్నందుకు రాష్ట్ర ఉపాధ్యాయ శాఖను శ్రీ సింగరాజు రామకృష్ణయ్యగారు నిన్న శాసనమండలిలో విమర్శించారు.

బడ్జెట్‌పై సాధారణ చర్చలో మాట్లాడుతూ ఇలా అన్నారు.

"యూనివర్సిటీ అధ్యాపకులు, కాలేజీ అధ్యాపకులు, ఇతర ఉపాధ్యాయులకు జీతాలు పెంచినట్లయితే, యూనివర్సిటీ గ్రాంట్సువారు నూటికి 80 వంతులు, కేంద్ర ప్రభుత్వం వారు నూటికి 50 వంతులు యిస్తామని అంటున్నప్పటికీ, దానిని వినియోగించలేమని మన విద్యాశాఖ అనడం చాల శోచనీయం.

1960 నాటికి సాధ్యమైన ఉచిత ప్రాథమిక విద్య గగనకుసుమం అవుతుంది. ప్రస్తుత విధంగా సాగితే సాధ్యంకాదు.

ఈ ఉపాధ్యాయులు, ఎన్. జి. ఓ.లు తమ జీతాల పెంపులకు అన్ని ప్రయత్నాలు చేసి ఇక సమ్మెకు తప్ప వేరే దారిలేదని భావిస్తున్నారని అందుచేత వారి జీతాల సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని రామకృష్ణయ్యగారు విజ్ఞప్తి చేశారు.

పేద ప్రజల జీవిత ప్రమాణాన్ని పెంచడానికి తోడ్పడేదిగా లేకపోవడమే ఇది నిరాశాజనకంగా ఉన్న బడ్జెట్ అనిపించుకుంటున్నదన్నారు. (వి. వి.)

కార్మిక సంఘాల సహకారం

హైదరాబాద్, మార్చి 6

గత సంవత్సరంలో సాధ్యమైనంత ఎక్కువ పారిశ్రామిక శాంతి నెలకొల్పుటలో తోడ్పడిన కార్మికులకు, వారి నాయకులకు కార్మిక శాఖామంత్రి శ్రీ సంజీవయ్య నేడు అభినందనాలు తెలిపారు.

శాసనసభలో రు. 1,29,74,500 మేరకు కార్మికశాఖ పద్దును ప్రవేశ పెడుతూ శ్రీ సంజీవయ్య పైవిధంగా అన్నారు.

రాష్ట్రమంతటా విధాయకాలను అమలు జరపని ప్రయివేట్ పరిశ్రమలలో కార్మికులు తమ కోర్కెల కోసం శాంతియుతంగా ఆందోళన చేయవచ్చునని మంత్రి అన్నారు.

ఎస్టేట్లలో జరుగుతున్న దౌర్జన్యం గురించి ప్రభుత్వానికి తెలుసునని, ఈ విషయంలో కేంద్రప్రభుత్వ చట్టాలు మార్పునిబట్టే ప్రభుత్వ కల్పించుకోవటానికి వీలుంటుందని అన్నారు.

కాస్ట్ ఐరన్ పైపులు, ఫిటింగ్స్‌లో మీ అన్ని అవసరములకు: "శేత్ బిహారీ ట్రేడర్స్, 53 వివేకానంద రోడ్, కలకత్తా - 6"కు వ్రాయండి.

అన్ని వయస్సులందును ఆరోగ్యమునకు, వ్యాధికి, వ్యాధినుండి కోలుకొనుటకు బలవర్ధకౌషధము (టానిక్)
ZANDU
చ్యవనప్రాశ అవలేహ
జండూ ఫార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్,
గోకలె రోడ్ సౌత్, బొంబాయి

బెర్లిన్ సమస్యపై పశ్చిమ దేశాల ధోరణి వివేకవంతంగా ఉండాలని కృశ్చేవ్

తూర్పు బెర్లిన్‌లో సోవియట్ ప్రధాని కృశ్చేవ్‌కు అఖండ స్వాగతం

బెర్లిన్, మార్చి 7

బెర్లిన్ సమస్యపై పాశ్చాత్యదేశాల ధోరణి, వివేకంతో కూడినదిగాను, శాంతికి అనుకూలంగాను ఉండాలని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ నేడు ఇక్కడ [illegible] బదులు చెబుతూ అన్నారు.

తూర్పు బెర్లిన్ వచ్చిన సోవియట్ ప్రధాని నికిటా కృశ్చేవ్‌కు [illegible] ప్రజలు ఘనస్వాగతం ఇచ్చారు. కొందరు [illegible] వచ్చారు. బెర్లిన్ ప్రజలు [illegible] ఎర్రజెండాలతోనూ, [illegible] జెండాలతో [illegible] "కృశ్చేవ్, కృశ్చేవ్" అని నినాదాలు చేశారు. [illegible] వీధులు, కొంతసేపు [illegible] కృశ్చేవ్ [illegible].

ఆ తర్వాత [illegible] ఉపన్యాసంలో బెర్లిన్ సమస్య [illegible] పరిష్కారానికి [illegible] తూర్పు జర్మనీకి [illegible] కృశ్చేవ్ అన్నారు.

లీప్‌జిగ్ ప్రదర్శనలోని వస్తువుల గురించి చెబుతూ, శాంతి లేకపోతే వస్తూత్పత్తి సాధ్యం కాదన్నారు.

"మా ఆశయం న్యాయమైనది. మా నిర్మాణ కార్యక్రమం [illegible] సాగింప బడుతున్నది. మా ఆశయం కమ్యూనిజంపైపు [illegible]. అనవసరంగా ఆ [illegible] నమ్ముతున్నాం.

"బెర్లిన్ సమస్యకు శాంతియుతమైన అనుకూలమైన పరిష్కారాన్ని బెర్లిన్‌లో [illegible]. మేం [illegible] చేశాం. జవాబు కోసం వేచి చూస్తున్నాం. ఆ జవాబు వివేకంతో కూడుకొని, శాంతి కనుకూలంగా ఉంటుందని భావించుతున్నాం.

"జర్మనీ ప్రజలు, ప్రపంచ ప్రజలు ఈ [illegible] గుర్తించుతారని భావించుతాను."

అంతకు పూర్వం తూర్పు బెర్లిన్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి [illegible] మాట్లాడుతూ, కృశ్చేవ్ రాకవలన, జర్మన్ శాంతి సంధి, పశ్చిమ బెర్లిన్ సమస్యలను గురించి చర్చించడానికి [illegible] కల్గింది" అని అన్నారు.

[illegible] ఇంకా యిలా అన్నారు:

"పశ్చిమ బెర్లిన్, తూర్పు జర్మనీలో భాగం. నాటో యుద్ధ [illegible] నిలయం కాగల ప్రమాదం [illegible]. కోగిని [illegible] పశ్చిమ బెర్లిన్ ప్రజల [illegible] కృశ్చేవ్ [illegible]."

అమెరికా చర్య స్నేహ విరుద్ధం

పత్రికా గోష్ఠిలో శ్రీ అజయ్ పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 8

"అమెరికా, పాకిస్తాన్ దేశాలు చేసుకున్న ద్విపక్ష సైనిక సంధికి భారత ప్రభుత్వం తన తీవ్ర నిరసనను అమెరికాకు తెలియజేయవలసినదిగా కమ్యూనిస్టుపార్టీ చేసిన ప్రకటనను పునరుద్ఘాటిస్తూ, కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ అజయ్‌ఘోష్ పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

"భారతదేశం పాకిస్తాన్‌పై దాడి చేస్తే, అమెరికా పాకిస్తాన్‌కు సహాయం చేసే సమస్య ఈ సంధిలో లేదు' అని అమెరికా [illegible] శ్రీ అజయ్‌ఘోష్ విమర్శించారు. అమెరికా భారతదేశానికి ఒక సంగతి, పాకిస్తాన్‌కి మరో సంగతి చెబుతూ, తన [illegible] వాన్ని [illegible] అన్నారు.

అమెరికా వాగ్దానాలపై [illegible] విశ్వాసం [illegible] విషయమని శ్రీ అజయ్ వ్యాఖ్యానించారు.

పాకిస్తాన్‌కు అమెరికా [illegible] సహాయం [illegible] భారతదేశం పట్ల 'స్నేహపూర్వకమైన' [illegible] మంటూ తీవ్ర [illegible] దిగా ఆ యన భారత ప్రభుత్వాన్ని కోరారు.

[illegible]

పాక్ - అమెరికా ఒడంబడిక

విదేశాంగ మంత్రి వివరణ

లాహోర్, మార్చి 8

"ప్రకటించిన ఒడంబడిక పాకిస్తాన్ [illegible] సంతకం చేయబడింది. 'కమ్యూనిస్టు దురాక్రమణ' అనే పదం అందులో [illegible]. అని రెండు దేశాల మధ్య ఒడంబడిక [illegible] మేం పరిగణిస్తాం." అంటూ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి [illegible] పాక్ - అమెరికా ఒడంబడికను వివరించుతూ [illegible] విలేఖరుల గోష్ఠిలో నేడు అన్నారు.

పాకిస్తాన్ విదేశాంగ కార్యాలయం, అమెరికా ప్రభుత్వ ప్రతినిధి [illegible] భాష్యాలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని పత్రికా విలేఖరులు, విదేశాంగ మంత్రి పై [illegible].

అంకారా ఒడంబడికకు ఇరాన్ విధానసభ ఆమోదం

టెహరాన్, మార్చి 8

ఇరాన్ పార్లమెంటులోని [illegible] సభ, అంకారాలో గురువారం జరిగిన అమెరికా-ఇరాన్ ఒడంబడికకు [illegible].

[illegible]

భారతదేశ సరిహద్దులపై పాక్ సైనికుల కాల్పులు

[illegible], మార్చి 7

[illegible] పశ్చిమ సరిహద్దు [illegible] సరిహద్దు [illegible] కాల్పులు [illegible]. నుప్పెట్ల గ్రామం [illegible] కాల్పులకు గురి అయినాయి. మార్చి 4 నుండి, లాటూ, [illegible] ప్రాంతాలపై పాకిస్తాన్ సైనికులు కాల్పులు తీవ్రతరం చేశారు, ప్రజలు [illegible] నివసిస్తున్నారు. [illegible] ప్రయాణిస్తున్నారు.

వెంకటేశ్వర యూనివర్సిటీ ఇంటరు పరీక్షలు

హైదరాబాద్, మార్చి 7

శాసనమండలి సభ్యులు శ్రీ [illegible], శ్రీ [illegible] ఈశ్వరరెడ్డిగార్లు [illegible] అధ్యక్షుని, [illegible] కలుసుకొని [illegible] మార్చి 13, 14 తేదీలలో జరుగనున్నాయని, అదే సమయంలో వెంకటేశ్వర యూనివర్సిటీ ఇంటరు పరీక్షలు జరుపుతున్నారని, ఇది విద్యార్థులకు చాలా యిబ్బందికరమని తెలియజేశారు.

ఈ తేదీలను మార్చడం సాధ్యం కాదని సర్వీసు [illegible] మార్పు జరిగినా, రాష్ట్ర మంతటా గల విద్యార్థులకు అసౌకర్యం కల్గించడమే అవుతుందని [illegible] అధ్యక్షులు తెలియజేశారు. అయితే ఈ సంవత్సరం [illegible] పరీక్ష జరుపుతామని, [illegible] 25 సంవత్సరాల వయస్సు వచ్చిన వారి [illegible] నిబంధన సడలించబడ్డట్లు చూస్తామని [illegible].

[illegible] కమ్యూనిస్టు పార్టీ విధానాన్ని, శ్రీ అజయ్ పునరుద్ఘాటించారు.

[illegible] అభివృద్ధి పన్నుకు వ్యతిరేకంగా [illegible] ఉద్యమం న్యాయమైనదేనని, [illegible] ప్రాజెక్టు భూములకు [illegible] ప్రభుత్వమే [illegible] అవసర [illegible].

[illegible] అయన ప్రస్తుతం [illegible] అసెంబ్లీ సమగ్ర ప్రాతినిధ్యం [illegible] ప్రధాని [illegible] కాదన్నారు. ప్రస్తుత అసెంబ్లీలో ప్రధాన పార్టీ ప్రాతినిధ్యంలేదని, అందువలన కాంగ్రెసు ప్రజల యొక్క [illegible] సమగ్రమైనది కాదని, మరల ఎన్నికలు జరపాలని శ్రీ అజయ్‌ఘోష్ అన్నారు.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన ఫాల్గుణమాసం
శుద్ధ పాడ్యమి ఉ. 8-27
పూర్వాభాద్ర ఉ. 6-50

నగలకోసం ఐదేపిల్లల హత్య

గుంటూరులో దారుణ సంఘటనలు

గుంటూరు, మార్చి 7

ఐదేపిల్లలను [illegible] నగలను అపహరించి, ఇనుపగుడు [illegible] సంఘటనలు [illegible] తీసుకున్నారు.

[illegible] హత్యలు [illegible] జరిగాయి. రెండు సంఘటనలలో [illegible] చేశారు. మరి రెండు సందర్భాలలో [illegible].

[illegible] ఒక పాకలో [illegible] పిల్ల శవం పడిఉంది.

ఈ [illegible] సగం [illegible] అనుమానించుతున్నారు.

సేవా సహకార సంఘాల నిర్మాణం

రైతులకు శ్రీ నెహ్రూ ఉద్బోధ

ఫిల్వారా, మార్చి 8

ఆహారోత్పత్తి వ్యవసాయ పద్ధతులను [illegible] దేశంలో [illegible] చేసే సహకార మార్కెట్ సొసైటీలను [illegible] సేవా సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఒక బహిరంగసభలో ఉపన్యసించారు.

[illegible] గ్రామప్రజలే నిర్వహించుకోవాలని [illegible] అన్నారు. మొదటి దశలో కొన్ని పొరపాట్లు జరిగినా ఆ తరువాత అనుభవంద్వారా వారే సంఘాలను జయప్రదంగా నిర్వహించుకో గలరని ఆశించారు.

బందరు ఉప ఎన్నికలో స్వతంత్ర అభ్యర్థిగా డా. చలపతిరావుగారి పోటీ

కాంగ్రెసుకు వ్యతిరేకంగా అన్ని పార్టీలతో ఒప్పందం

బందరు, మార్చి 8

బందరు నియోజకవర్గ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థికి పోటీగా స్వతంత్ర అభ్యర్థి డాక్టరు [illegible] చలపతిరావుగారిని బలపరచుటకు [illegible] అన్ని పార్టీలవారు నిర్ణయించారు.

బందరు శాసనసభ నియోజకవర్గంలో జరుగనున్న ఉప ఎన్నిక సందర్భంలో కాంగ్రెసు అభ్యర్థిగానున్న శ్రీ [illegible] వెంకటరామయ్యగారికి పోటీగా ఒక అభ్యర్థిని నిలబెట్టుటకు బందరు పట్టణంలోని వివిధ పార్టీలు, గ్రూపులు, వ్యక్తుల మధ్య గత కొద్ది రోజులుగా సంప్రదింపులు జరిగాయి. ఈ సంప్రదింపులలో రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ చంద్రా రాజేశ్వరరావు, [illegible] శ్రీ [illegible], పవరా [illegible] బందరు తాలూకా నాయకులు గుండా [illegible], డాక్టరు కుప్పా వెంకట్రామశాస్త్రి మున్నగువారు, రాష్ట్ర డెమాక్రటిక్ పార్టీ అధ్యక్షులు శ్రీ [illegible], శ్రీ [illegible] సత్యనారాయణ, శ్రీ [illegible] వెంకట [illegible], శ్రీ [illegible] (వ్యాయవాది) కృష్ణాజిల్లా వెనుకబడిన జాతులసంఘం అధ్యక్షులు శ్రీ [illegible] సోమేశ్వరరావు, డాక్టరు [illegible] ప్రకాశరావుగార్లు, శ్రీ [illegible] (సోషలిస్టు) మున్నగు [illegible] శ్రీ చలసాని వెంకటేశ్వరరావు, [illegible], స్థానిక డెమాక్రటిక్ పార్టీ ప్రముఖులు [illegible] మొదలైన వారూ వున్నారు. అందరూ కలిసి ఏకగ్రీవంగా ఒక అభ్యర్థిని నిలబెట్టడానికి సంప్రదింపులు జరిపారు.

ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వ నిరంకుశ ప్రజావ్యతిరేక విధానాలతోను, ముఠా రాజకీయాలతోను అవినీతితోను విసుగు చెంది కాంగ్రెసు అభ్యర్థిని ఓడించి బలమైన ప్రతిపక్షాన్ని నిర్మించవలసిన అవసరాన్ని గుర్తించి యీ ఉపఎన్నికలో ప్రతిపక్షం తరఫున పోటీచేయుటకు ముందుకు వచ్చారు.

ప్రతిపక్షాలన్నీ కలసి డాక్టర్ చలపతిరావుగారిని అభ్యర్థిగా నిర్ణయించిన వార్త బందరు పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలలోను చాలా ఉత్సాహం కలిగించింది. కాంగ్రెసును ఓడించుటకై విశాల ప్రాతిపదికమీద ఎన్నికల కమిటీ ఏర్పాటు చేయబడింది. యీ కమిటీకి డాక్టర్ కుప్పా వెంకట్రామ శాస్త్రిగారు కన్వీనరుగా నియమించబడ్డారు. (వి. ఐ.)

ప్రాతిపదిక

[illegible] ప్రజాస్వామికాలు [illegible] భూసంస్కరణ [illegible] పరిమితి నిర్ణయించి [illegible] పంచిపెట్టాలని, వ్యవసాయకూలీలకు [illegible] నిర్ణయించాలని, ప్రభుత్వం [illegible].

ఈ కార్యక్రమం ప్రాతిపదికపై ప్రజాస్వామ్య ప్రతినిధిగా, స్వతంత్ర అభ్యర్థిగా [illegible] చలపతిరావుగారిని నిర్ణయిస్తూ [illegible] ప్రకటించారు.

డాక్టరు చలపతిరావుగారు అనేక సంవత్సరాలుగా [illegible] కాంగ్రెసు [illegible].

'మధ్యదళారీలు పోవాలి'

ప్రధాని నెహ్రూ ప్రసంగం

ఫిల్వారా, మార్చి 8

"సేవా సహకార సంఘాల స్థాపనకు భారత సేవాసమాజం కృషి చేయాలి. ఇప్పుడు సాగిస్తున్న చిన్న అభివృద్ధి పథకాల కార్యక్రమమే గాక, చిన్న ప్రాజెక్టుల నిర్మాణానికి కూడ పూనుకోవాలి" అని భారత ప్రధాని పండిట్ నెహ్రూ, 6 వ అఖిల భారత సేవక్ సమాజ సదస్సులో ఉపన్యసించారు.

ఆ సదస్సులో కేంద్ర ప్లానింగు, నీర్పాసన మంత్రి [illegible], రాజస్థాన్ ముఖ్య మంత్రి పాల్గొన్నారు.

సహకార ఉద్యమాన్ని గురించి మాట్లాడుతూ నెహ్రూ ఇలా అన్నారు:

సహకారోద్యమంలో సుశిక్షణ పొందిన వారున్నప్పుడు, [illegible] విజయవంతం అవుతుంది. ఆ పని ఈ సమాజం చేయ గలదు. చిన్న ప్రాజెక్టుల నిర్మాణానికి, [illegible], సమాజంవారు [illegible] అభ్యర్ంగా [illegible] పని [illegible]. మధ్య దళారీలను [illegible] పోవాలి. [illegible] ఈ కార్య [illegible] పాత్రను నిర్వహించగలవు.

[illegible] విజయవంతం [illegible] స్వయం పోషకం అవు తుంది. క్రమశిక్షణ లేనిచోట ప్రజాస్వామ్యం అంతం అవుతుంది.

అజయఘోష్

(2 వ పేజీ తరువాయి)

[illegible] శ్రీ అజయఘోష్ [illegible] ప్రభుత్వం [illegible] అని ఐ యస్ ప్రచారం చేస్తున్నారు. [illegible] అనుభవం [illegible] అని అంగీకరించేటట్లు చేయడం అవసరమన్నారు.

[illegible] సమస్య [illegible] శ్రీ అజయఘోష్ [illegible] అన్నారు:

[illegible] పరిమితి [illegible] ప్రతిపాదించింది. అలాగే వ్యక్తుల ఆదాయాలకు [illegible] పరిమితి [illegible] రెండూ చేయ వలసి వున్నాయి.

అంగీకృత కార్యక్రమంపై సహకారానికి సంసిద్ధత

ఆంధ్రలో ప్రభుత్వం ఏర్పడాలన్న [illegible] కమ్యూనిస్టుపార్టీ వైఖరిని గురించి శ్రీ అజయఘోష్ ఇలా చెప్పారు:

ప్రస్తుతానికి అన్ని పార్టీలు పూర్తిగా సహకరించుకోగల పరిస్థితి ఆసన్నం కాలేదు. ఎందుకంటే వివిధ పార్టీల మధ్య ముఖ్యమైన అభిప్రాయ భేదాలున్నాయి. అయితే ఇలాంటి ప్రధానమైన విభేదాలున్నప్పటికీ, కొన్ని సమయాల్లో అంగీకరించబడిన కార్యక్రమాలపైననే పని చేయడం సాధ్యం కాగలదు. అలా సంయుక్త ప్రభుత్వం ఏర్పడవచ్చు. కాని అలాంటి అవకాశం ఇప్పుడు గలదని మేము అనుకోవడంలేదు. అయినా సహకరించి పనిచేసుకోవలసిన అవసరం నేడు మనదేశంలో వుంది. ఎందుకంటే, ప్రస్తుతం దేశాని కంతటికీ కాంగ్రెసు ప్రాతినిధ్యం వహించ గల స్థితిలో లేదు. అదే సమయంలో కొన్ని ప్రత్యేక సమస్యలపై ఆందోళనల ప్రకటనకు సంబంధించి సంతవరకూ వివిధపార్టీల మధ్య అంగీకారం వుంది. ఉదాహరణకు నాగపూర్ మహాసభలో కాంగ్రెసువారు చేసిన తీర్మానాల్లో ప్రతి ఒక్కదాన్ని మేము అంగీకరించలేము. కాని ఈ సంవత్సరం లోపునే భూకమతాలకు పరిమితిని నిర్ణయించాలన్న ముఖ్యమైన తీర్మానాన్ని మేము పూర్తిగా అంగీకరిస్తాం. [illegible] ప్రశ్నిస్తే [illegible] కరంగా విస్తరింప జేయాలన్న సమస్యపైనా కాంగ్రెసువారు చేసిన తీర్మానాలతో చాలవరకు మేము ఏకీభవిస్తాం.

ప్రభుత్వం చెప్పిన మార్గాలపైన ఇతరపార్టీలు సహకరించాలంటే అది సహకారం క్రిందకు రాదు. అది కేవలం లొంగిపోవడం క్రిందకే జమకట్టవలసి వుంటుంది. ఇతర పార్టీలు చెప్పినదాని కంతటికీ ప్రభుత్వం అంగీకరించాలనికూడ మేము అనడంలేదు. కాంగ్రెసువారికి మేము చెప్పదలచింది ఒక్కటే. అదేమంటే, మీరు చెప్పేదానిని అమలుజరపాలని చిత్తశుద్ధితో మీరు వాంఛించుతున్న పక్షంలో మీరు అన్ని పార్టీల సహకారాన్ని తీసుకోవడానికి సమావేశాన్ని ఏర్పాటు చేయండి. ఎందువల్లనంటే అభ్యుదయకరమైన కొన్ని తీర్మానాలను మీ అంతటమీరు అమలు పరచగల స్థితిలో మీరులేరు.

పంజాబులో రైతులపై ప్రభుత్వం విధించదలచిన అభివృద్ధిపన్ను విషయమై మాట్లాడుతూ శ్రీ అజయఘోష్ యిలా అన్నారు:

భాక్రానంగల్ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ఖర్చుకోసం కమ్యూనిస్టుపార్టీ కొన్ని నిర్దిష్టమైన ప్రతిపాదనలను చేసింది. మా ప్రతిపాదనలు సరియైన అంచనాలను అనుసరించి లేవని ప్రభుత్వం భావించే పక్షంలో సమావేశమై ఆ విషయమై చర్చించుకోవచ్చు. ఈ రకంగా సమస్యను సత్రమంగా పరిష్కరించు కోవడానికి ప్రయత్నించడానికి బదులు శాసనసభా సమావేశం ముగిసిన రెండు రోజులకే ఆర్డినెన్సుద్వారా పన్ను విధించారు. ఇలా చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని పాతిపెట్టడం కాక, ఏమిటి? అని శ్రీ అజయఘోష్ ప్రశ్నించారు.

ఆంధ్ర సోషలిస్టుల సమావేశం

మార్చి 27, 28 తేదీల్లో

హైదరాబాద్, మార్చి 28

ఆంధ్ర సోషలిస్టులలోని కొందరు కాంగ్రెసులో చేరనందుకూ, మరి కొందరు శ్రీ [illegible] రాజ్యాంగంలో చేరనందుకూ డాక్టర్ రామమనోహర లోహియా తన విచారాన్ని వెలిబుచ్చారు.

మార్చి 27, 28 తేదీల్లో ఆంధ్ర సోషలిస్టుల సమావేశం హైదరాబాదులో జరుగుతుంది.

[illegible], జూలై మాసాల్లో తాను ఆంధ్రలో పర్యటించి సోషలిస్టు పార్టీని పునర్నిర్మించడానికి [illegible] డాక్టర్ లోహియా అన్నారు.

హైదరాబాద్ విశేషాలు

పోలీసుస్టేడియంలో క్రొత్త 'పెవిలియన్'

గోషామహల్ వద్దనున్న పోలీసుస్టేడియంలో వచ్చే సెప్టెంబరు నాటికి ఒక లక్ష 74 వేల ఖర్చుతో ఒక క్రొత్త 'పెవిలియన్' నిర్మించనున్నారు. ఇందులో కేంద్రం ఒక లక్ష 18 వేలు, ఆంధ్ర ప్రభుత్వం రు 26 వేలు, పోలీసు శాఖ రు 30 వేలు యిస్తారు.

తోళ్ళు, చర్మాలకు మార్కెటింగ్ డిపో

తోళ్ళు, చర్మాలకు కేంద్ర మార్కెటింగ్ డిపో హైదరాబాద్‌లో ఏర్పర చాలని భారతీయ చర్మోద్యోగ సంఘం దక్షిణమండల కమిటీవారు ఇక్కడ విజ్ఞప్తి చేశారు. ఈ కమిటీవారు పరిశ్రమ స్థితిగతుల పరిశీలనకు దేశంలో పర్య టిస్తున్నారు.

బియ్యం, నూనె, పప్పు మిల్లు కార్మికులు

హైదరాబాదులోని బియ్యం, నూనె, పప్పు మిల్లుల కార్మికులు 6 వ తేదీన సమావేశమై సంఘాన్ని ఏర్పరచుకొని శ్రీ కె. ఎల్. మహేంద్రను అధ్యక్షుడుగా, శ్రీ దేవరాజ్‌ను ఉపాధ్యక్షుడుగా, శ్రీ యూసఫ్‌ను కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ మిల్లుల్లో కార్మికుల చేత రోజుకి 12 గంటల చొప్పున పని చేయిస్తున్నా, ప్రభుత్వాధికారులు ఎట్టిచర్య తీసుకోవడం లేదనీ, స్త్రీ కార్మికులకు ప్రసూతి సౌకర్యాలు సహాయాలు యివ్వడంలేదనీ, ప్రభుత్వం నిర్ణయించిన కనీస జీతాలుకూడా యివ్వడంలేదనీ శ్రీ మహేంద్ర విమర్శించారు. వివిధ శాసనాలను తమకు వర్తింప జేయాలని సమావేశంవారు కోరారు.

ద్రాక్షపండ్ల ప్రదర్శనం

ఆంధ్రప్రదేశ్ ద్రాక్షపండ్ల ప్రదర్శనం 6 వ తేదీన ఇక్కడ జరిగింది. పోటీలో గెల్పొందినవారికి ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి బహుమతులు ఇచ్చారు. వ్యవసాయశాఖ [illegible] ఆధ్వర్యాన జరిగిన ఈ పోటీలో 99 మంది పాటీచేశారు. 38 మంది బహుమతి పొందారు.

అరబ్ రిపబ్లిక్ రాయబారి

భారతదేశంలో అరబ్‌రిపబ్లిక్ రాయబారి అబుబకర్ అల్లాషి 6 వ తేదీన ఇక్కడకు వచ్చారు. వీరి గౌరవార్థం ఆంధ్ర శాసనసభ స్పీకరు విందు చేశారు. స్పీకరు శ్రీ కాశీశ్వరరావు గారు లోగడ తాము వ్రాసిన "మధ్య ప్రాచ్యంలో టర్కీ రిపబ్లిక్" అన్న గ్రంథాన్ని యీ రాయబారికి బహూకరించారు.

శాసనసభా హాంతంలో నిషేధాజ్ఞల పొడిగింపు

శాసనసభ ఆవరణకు అరమైలు దూరంలో అయిదుగురు, లేదా అంత కన్న ఎక్కువమంది గుమికూడరాదనీ, ఊరేగింపులు జరుపకూడదనీ చేసిన నిషేధాజ్ఞలను మార్చి 14 వ తేదీ అర్ధరాత్రి వరకు పొడిగించుతూ అధికారులు ఉత్తర్వులు జారీచేశారు.

విజయనగరం తా॥లో రెమిషన్ యివ్వాలి

సోషలిస్టు సభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 8

కరవు జబ్బరు విపరీతంగా నష్టపడ్డ విజయనగరంతాలూకాలోని గ్రామాలు రామవరం, కోటగొల్లపేట భూము లకు రెమిషన్ యివ్వవలసిందిగా సోషలిస్టు సభ్యులు శ్రీ భాట్టం శ్రీరామ మూర్తి, శ్రీ జి. సత్యనారాయణగార్లు రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు గారిని కలుసుకొని విజ్ఞాపన చేశారు. తక్కావీ ఋణాలను, శిస్తు బకాయీలను కూడా ఈ సంవత్సరానికి వాయిదా వేయాలనికోరారు. ఈ విషయం సాను భూతితో పరిశీలిస్తానని మంత్రి అన్నారు.

సోవియట్ ప్రతినిధి వర్గ సభ్యులు

బెంగుళూరుకు పయనం

ఎర్నాకుళం, మార్చి 8

శ్రీ ఎ. ఎ. ఆండ్రీయేవ్ నాయకత్వాన కేరళలో పర్యటించుతున్న సోవియట్ సద్భావ ప్రతినిధివర్గ సభ్యులు రెండురోజులపాటు కేరళలో పర్యటించి నేడు ఇక్కడనుండి బెంగుళూరుకు బయలుదేరి వెళ్ళారు.

విమానాశ్రయంవద్ద వారికి కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్, పరిశ్రమల శాఖామంత్రి శ్రీ టి. ఎ. మజీద్, కేరళ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యమ్. యన్. గోవిందన్ నాయర్‌గార్లు వీడ్కోలిచ్చారు.

హోటల్ కార్మికుల కనీస వేతనాల పట్టం

మంత్రి సంజీవయ్య వెల్లడి

హైదరాబాద్, మార్చి 9

హోటల్ పనివారికి, ప్రదుంగులకు, [illegible] ఇతర వర్గాల కార్మికులకు వర్తించేటట్లు కనీస వేతనాల చట్టాన్ని విస్తృతపరచే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని కార్మికశాఖామంత్రి శ్రీ సంజీవయ్య నేడు శాసనసభలో తెలియజేశారు.

వివిధ కనీస వేతనాల కమిటీలు ఏర్పరచడంలో తాము విలక్షణ మార్పు తెస్తున్నమాట నిజం కాదన్నారు. అటువంటి చిన్న కమిటీలలో అన్ని ట్రేడ్‌యూనియన్ సంస్థలకు ప్రాతినిధ్యం ఇవ్వడం కష్టమని అన్నారు. ఈ కమిటీల నివేదికలు, కనీస వేతనాల సలహాబోర్డు ముందుకు వస్తాయని, అందులో అన్ని వర్గాలకు చెందినవారున్నారు గనుక ఫిర్యాదులకు ఎట్టి అవకాశములేదని అన్నారు. (వి.వి.)

భూ సంస్కరణలు: పరిశ్రమాభివృద్ధి

ఆంధ్ర ముఖ్యమంత్రి వ్యాఖ్యానం

హైదరాబాద్, మార్చి 7

భూసంస్కరణలు అమలు జరిపితేనే దేశ ప్రజల కొనుగోలుశక్తి పెరిగి పరిశ్రమలు అభివృద్ధి పొందుతాయని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎల్లమందారెడ్డి చెప్పిన విషయంపై ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నిన్న శాసనసభలో వ్యాఖ్యానిస్తూ పరిశ్రమలకు - భూసంస్కరణలకు సంబంధం ఏమిటో తనకు ఎంతమాత్రం అర్థంకావడం లేదన్నారు. పరిశ్రమల పద్దుపై చర్చకు సమాధానమిస్తూ, ఈ సంవత్సరం పరిశ్రమలకు తక్కువ కేటాయించిన విషయాన్ని ముఖ్యమంత్రి సమర్థించుకొన్నారు. విదేశ ద్రవ్యమారకం కొరత దృష్ట్యా తాము వాస్తవిక దృక్పథాన్ని అవలంబించినట్లు ఆయన తెలియజేశారు.

రాజకీయ వేత్తలను పోషించడానికే కాంగ్రెసు చిన్న పరిశ్రమలను వినియోగించుకుంటున్నదన్న ఆరోపణను ఆయన కాదన్నారు. (వి. వి.)

సి. వి. రామన్‌కు రష్యా ప్రతినిధుల శుభాకాంక్షలు

బెంగుళూరు, మార్చి 8

సోవియట్ సద్భావ సంఘ ప్రతినిధుల గౌరవార్థం నేడిక్కడ మునిసిపల్ కార్పొరేషన్‌వారు ఒక సన్మాన సభను ఏర్పాటు చేశారు.

ఈ సభకు ప్రముఖులంతా హాజరయ్యారు.

ప్రతినిధివర్గ సభ్యులలో ఒకరైన శ్రీ యమ్. ఐ. తుచవా మాట్లాడుతూ సభలోనున్న ప్రఖ్యాత శాస్త్రవేత్త శ్రీ సి. వి. రామన్‌ను గుర్తుచేశారు.

సి. వి. రామన్ నోబెల్ బహుమాన గ్రహీత అనీ, లెనిన్ శాంతిబహుమతి గ్రహీత అనీ పాఠకులకు విదితమే.

ప్రతినిధివర్గం తరఫున కృతజ్ఞతను తెలియజేయడానికి లేచిన శ్రీ తుచావా, శ్రీ సి. వి. రామన్‌ను చూసి, ప్రఖ్యాత భారత శాస్త్రవేత్తను ఇక్కడ మరల చూడగలిగినందుకు తాము ఆనందపడుతున్నామన్నారు. ఆయనను సోవియట్‌ను సందర్శించమని ఆహ్వానించారు. శాస్త్ర పరిశోధన లోనూ, సాంఘిక సేవలోనూ ఇంకా ఆయన అనేక సంవత్సరాలు కృషి చేయాలనే ఆకాంక్షను, శాస్త్రపరిశోధనలో మరికొన్ని విజయాలను సాధించగలరనే ఆశాభావాన్ని ఆయన వెలిబుచ్చారు.

ప్రభుత్వోద్యోగుల భార్యల సత్యాగ్రహం

భోపాల్, మార్చి 8

రాష్ట్ర ప్రభుత్వం తమ భర్తల కోర్కెలను మార్చి 11 వ తేదీలోపున అంగీకరించని పక్షంలో మధ్య ప్రదేశ్ ప్రభుత్వ మూడు, నాలుగో తరగతి ఉద్యోగుల భార్యలు శాంతియుతంగా ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకోవాలని నేడిక్కడ నిర్ణయించుకొన్నారు.

ఈసమావేశం మధ్యప్రదేశ్ మహిళా మండలి ఆధ్వర్యాన జరిగింది. ఈ మహిళామండలి ముఖ్యంగా ప్రభుత్వం మూడు, నాలుగో తరగతి ఉద్యోగుల స్త్రీలకు సంబంధించినది.

ప్రభుత్వం ఏర్పాటు చేసే ఎలాంటి సమావేశాలకు హాజరు కారాదనికూడా వారు తీర్మానించుకొన్నారు.

స్థానిక అభివృద్ధి కార్యక్రమాలను వికేంద్రీకరించాలన్న నిర్ణయాన్ని ప్లానింగ్ కమిషన్ మార్చుకున్నట్లు మద్రాసు ఆర్థికమంత్రి వెల్లడించారు.

సోవియట్‌పై టిటో విసుర్లు

[illegible], మార్చి 9

యుగోస్లావియాపై సోవియట్ ఇతర [illegible] దేశాలు "యుగోస్లావియా [illegible] తో కూడిన విరుద్ధ [illegible] సాగిస్తున్నాయని టిటో అన్నారు. [illegible] యుగోస్లావియాపై అసత్య విషయాలు చెప్తున్నారని, తమ [illegible] నిరాకరిస్తున్నారని టిటో అన్నారు. 1953 స్టాలిన్ మరణించిన [illegible] అవిరామంగా [illegible] పర్యటనలో [illegible] అన్నారు.

నేపాలీ కాంగ్రెసుకు మరి రెండు స్థానాలు

ఖట్మండు, మార్చి 8

ప్రతినిధి సభలో నేపాలీ కాంగ్రెస్ మరి రెండు స్థానాలను సంపాదించింది. వీటితో నేపాలీ కాంగ్రెసుకు ఇప్పటికి ఇప్పటికి 15 స్థానాలు వచ్చాయి. పార్టీల బలాబలాలు ఈ విధంగా ఉన్నాయి:

నేపాలీ కాంగ్రెస్ 15, యునైటెడ్ డెమాక్రటిక్ పార్టీ 4; ఖుంబ్ణా పరిషత్ 1, కమ్యూనిస్టు పార్టీ 1; ఆచార్య ప్రజాపరిషత్ 1; స్వతంత్ర 1.

రాజామలయసింహలోని
పాటలు

జయజయ భారత వీరుడా!

ఆనంద సీమలో అందాల
భామతో

వెన్నెలరేయే హాయి,
వలపించే నోయి

చిన్నవాడా! నీ వన్నెకాడా!

కత్తికన్నా కలం మిన్నా

సంగీత సాహిత్యలీల

అందములన్నీ నీకే విందులివేరా

ఉల్లిపూవుల పవడలుగట్టే

మల్లెపూవుల పవడలుగట్టే

మగువలుచూసే తీసే -
సంగవారికే టోపీ

ఆశే విరిసే - మనసే కలిసే

ప్రతిమాటా ఆనందాలమూట
ప్రతి స్వప్నం అందాల తోట
ప్రతికొట్లాట ఓ సూత్రపాట
ప్రతి రీలూ వినోదాల పంట



ముద్రాపకుడు: [illegible] (అధ్యక్షుడు) [illegible] (ప్రజాశక్తి [illegible]) [illegible] (సెంటర్) [illegible] ప్రెస్, [illegible] (విజయవాడ), [illegible]